విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9666033186
9866092624

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 245 | volume: 1, Issue:245 | శనివారం 04 ఏప్రిల్ 2026 పేజీలు : 8 వెల : 3.00

PRINTED: HYDERABAD PUBLISHED, KARIMNAGAR CMD&EDITOR:BHUPATHI SANTHOSH

## ఇంధన భద్రతకు రష్యా ఆఫర్ భారత్‌కు సరఫరా పెంపు హామీ



**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం ప్రభావంతో అంతర్జాతీయ ఇంధన మార్కెట్లు ఒడిదొడుకులకు లోనవుతున్న నేపథ్యంలో రష్యా భారత్‌కు కీలక ప్రతిపాదన చేసింది. దేశీయ అవసరాల కోసం క్రూడ్ ఆయిల్, ద్రవీకృత సహజ వాయువు సరఫరాను పెంచేందుకు సిద్ధంగా ఉన్నట్లు రష్యా మొదటి ఉప ప్రధాని డెనిస్ మంటురోవ్ వెల్లడించారు. భారత్ పర్యటనలో భాగంగా మంటురోవ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్లతో సమావేశమయ్యారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీతో కూడా భేటీ అయ్యారు. ఈ సమావేశాల్లో ఇంధన రంగంలో ద్వైపాక్షిక సహకారం ప్రధాన అంశంగా నిలిచింది. భారత మార్కెట్‌కు స్థిరంగా చమురు, ఎల్ఎన్‌జీ సరఫరాను పెంచే సామర్థ్యం తమకు ఉందని రష్యా వర్గాలు వెల్లడించాయి. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా ప్రపంచ ఇంధన రవాణాలో కీలకమైన హర్మూజ్ జలసంధి మార్గంలో ఆటంకాలు ఏర్పడటంతో చమురు, గ్యాస్ ధరలు పెరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో రష్యా ప్రతిపాదన భారత్‌కు మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ఇటీవలి గణాంకాల ప్రకారం జనవరి 2026లో రష్యా నుంచి భారత్ చమురు దిగుమతులు తగ్గినప్పటికీ, ఫిబ్రవరి నుంచి మళ్లీ పెరుగుతున్నాయి. ఇంధనంతో పాటు వాణిజ్యం, పెట్టుబడులు, ఎరువులు, కనెక్టివిటీ రంగాల్లో కూడా సహకారాన్ని విస్తరించేందుకు చర్చలు జరిగాయి. భవిష్యత్తులో కూడా భారత్‌తో అన్ని రంగాల్లో సహకారం కొనసాగిస్తామని మంటురోవ్ తెలిపారు. ఇంధన భద్రతను బలోపేతం చేసుకునేందుకు ఈ ఒప్పందాలు కీలకంగా మారనున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## సాహస వీర కుక్క 'మాలీ'కు గౌరవ వీడ్కోలు



- **సీఐఎస్ఎఫ్ సేవలో అంకితభావంతో సేవలందించిన కే9 మాలీ...**
- **పూర్తి సైనిక గౌరవాలతో అంత్యక్రియలు...**
- **విశ్వాసం, ధైర్యానికి నిలువెత్తు ఉదాహరణ...**


**దులియాజన్:** సీఐఎస్ఎఫ్ యూనిట్ ఆయిల్ ఇండియా లిమిటెడ్ దులియాజన్‌లో విధులు నిర్వహించిన కే9 మాలీ అనే సాహస వీర కుక్క మరణించడం పట్ల సీఐఎస్ఎఫ్ సిబ్బంది గౌరవంగా నివాళులర్పించారు. విధుల్లో అప్రమత్తత, అంకితభావం, ధైర్యంతో సేవలందించిన మాలీ నిజమైన 'సైలెంట్ గార్డియన్'గా గుర్తింపు పొందింది. మాలీ సేవలు సీఐఎస్ఎఫ్‌కు ఎంతో విలువైనవని అధికారులు పేర్కొన్నారు. భద్రతా కార్యకలాపాల్లో ఆమె చూపిన నిబద్ధత, విశ్వాసం స్ఫూర్తిదాయకమని తెలిపారు. అనేక ఆపరేషన్లలో ఆమె కీలక పాత్ర పోషించినట్లు వెల్లడించారు. ఏప్రిల్ 2న నిర్వహించిన అంత్యక్రియల్లో సీనియర్ కమాండెంట్ హెచ్.ఎస్. శర్మ, ఇతర అధికారులు, డాగ్ హ్యాండ్లర్లు, యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు. మాలీకి సైనిక గౌరవాలతో వీడ్కోలు పలికారు. పుష్పచక్రాలు సమర్పించి చివరి సెల్యూట్ ఇచ్చి గౌరవంగా అంతిమ సంస్కారాలు నిర్వహించారు. విధుల్లో ప్రాణాలు అర్పించిన యోధురాలిగా మాలీని గుర్తుచేసుకున్నారు. మాలీ సేవలు, విశ్వాసం ఎప్పటికీ గుర్తుండిపోతాయని సిబ్బంది పేర్కొన్నారు. దేశ భద్రత కోసం పనిచేసిన ఈ ధైర్యవంతురాలి సేవలు చిరస్మరణీయమని అన్నారు. సీఐఎస్ఎఫ్ సిబ్బంది మాలీ జ్ఞాపకాలను స్మరించుకుంటూ ఆమెకు గౌరవ నివాళులు అర్పించారు. దేశ సేవలో జంతువుల పాత్ర ఎంత గొప్పదో మాలీ ఉదాహరణగా నిలిచిందని తెలిపారు.

## తెలంగాణలో పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రణాళికలు



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి బోర్డు చైర్మన్ డాక్టర్ మీనేష్ సి. షా మరియు మదర్ డైరీ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ జయతీర్థ చారి ఈరోజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా పాడి పరిశ్రమను ఏ విధంగా అభివృద్ధి చేయాలి, పాడి రైతులకు మద్దతుగా తీసుకోవలసిన చర్యల గురించి సుదీర్ఘంగా చర్చించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న పాడి రంగాన్ని ఆధునీకరించడం ద్వారా పాల ఉత్పత్తిని పెంచాలని, తద్వారా రాష్ట్రం స్వయం సమృద్ధి సాధించాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఆకాంక్షించారు. రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి తీసుకోవలసిన కీలకమైన అంశాలపై ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కీలక సమావేశంలో భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ చామల, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, మదర్ డెయిరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి మరియు ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. సహకార రంగంలో ఉన్న డెయిరీలను బలోపేతం చేయడం ద్వారా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రైతులకు నేరుగా లబ్ధి చేకూర్చే మార్గాలపై వీరందరూ తమ అభిప్రాయాలను పంచుకున్నారు. మదర్ డైరీ వంటి జాతీయ స్థాయి సంస్థల సహకారంతో తెలంగాణ బ్రాండ్ పాల ఉత్పత్తులను విస్తృతంగా మార్కెట్లోకి తీసుకురావాలని ఈ సందర్భంగా ప్రతిపాదించారు. తెలంగాణలో పాడి పరిశ్రమను ఒక ప్రధాన ఉపాధి వనరుగా మార్చడమే కాకుండా, వినియోగదారులకు కల్తీ లేని స్వచ్ఛమైన పాల ఉత్పత్తులను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఎన్డీడీబీ చైర్మన్ మీనేష్ షా మాట్లాడుతూ, తెలంగాణలో పాడి పరిశ్రమ విస్తరణకు ఉన్న అవకాశాలను ప్రశంసించారు మరియు తమ బోర్డు తరపున పూర్తి సాంకేతిక సహకారాన్ని అందిస్తామని ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు. ఈ సమావేశం రాష్ట్ర పాడి పరిశ్రమలో రాబోయే కాలంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతుందని, త్వరలోనే క్షేత్రస్థాయిలో కార్యాచరణ ప్రారంభమవుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## చంద్రయాత్రలోనుంచి భూమి అందాలు



**న్యూఢిల్లీ/అంతరిక్షం:** అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా భూమికి చెందిన అద్భుతమైన చిత్రాన్ని విడుదల చేసింది. చంద్రుడి వైపు ప్రయాణిస్తున్న ఆర్టెమిస్-2 మిషన్‌లో భాగంగా వ్యోమగాములు ఒరియన్ క్యాప్సూల్ కిటికీ నుంచి ఈ హై-రిజల్యూషన్ ఫోటోను చిత్రీకరించారు. ఈ చిత్రంలో భూగోళం నీలం, గోధుమ రంగులతో ప్రకాశవంతంగా కనిపిస్తూ ఆకట్టుకుంటోంది. అంతరిక్షం నుంచి కనిపించే భూమి అందాలు సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అవుతున్నాయి. ప్రత్యేకంగా వాతావరణంలో ఏర్పడిన ఆకుపచ్చని అరోరా ఈ చిత్రంలో స్పష్టంగా కనిపిస్తూ మరింత అందాన్ని అందించింది. ఈ దృశ్యం ప్రపంచవ్యాప్తంగా ప్రజలను ఆకర్షిస్తోంది. ఈ చిత్రాన్ని పంచుకుంటూ నాసా స్ఫూర్తిదాయక సందేశాన్ని కూడా వెల్లడించింది. చంద్రుడి వైపు వ్యోమగాములు ప్రయాణిస్తుండగా, మనమంతా కలిసి వారిని చూస్తున్నామని, ఈ చిత్రంలో కనిపిస్తున్నది మనందరి ఇల్లు అయిన భూమేనని పేర్కొంది. మానవులను తిరిగి చంద్రుడిపైకి పంపేందుకు నాసా చేపట్టిన ప్రతిష్ఠాత్మక ఆర్టెమిస్-2 కార్యక్రమంలో ఈ మిషన్ కీలక దశగా నిలుస్తోంది. ఈ చిత్రం ద్వారా భూమి అందాలు మాత్రమే కాకుండా, మన గ్రహాన్ని కాపాడాల్సిన బాధ్యతను కూడా గుర్తు చేస్తున్నదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## భారత రక్షణ రంగంలో సరికొత్త మైలురాయి




**ఢిల్లీ:** భారతదేశ రక్షణ రంగంలో మరో చారిత్రాత్మక అధ్యాయం మొదలుకాబోతోంది. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన మూడవ అణుశక్తి ఆధారిత బాలిస్టిక్ క్షిపణి జలాంతర్గామి 'ఐఎన్ఎస్ అరిధమాన్' భారత నౌకాదళంలో చేరడానికి సిద్ధమైంది. ఈ అత్యాధునిక జలాంతర్గామికి ఘనస్వాగతం పలికేందుకు దేశం సర్వసిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రకటించారు. ఆత్మనిర్భర్ భారత్ నినాదానికి ఇది ఒక శక్తివంతమైన నిదర్శనమని, దేశ రక్షణ సామర్థ్యాలను ప్రపంచానికి చాటిచెప్పేలా ఈ జలాంతర్గామి రూపుదిద్దుకుందని ఆయన కొనియాడారు. సముద్ర సరిహద్దుల్లో శత్రువుల కదలికలపై నిఘా ఉంచడంతో పాటు, జాతీయ భద్రతను మరింత పటిష్టం చేయడంలో ఇది కీలక పాత్ర పోషించనుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించే దిశగా వేగంగా అడుగులు వేస్తోందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఐఎన్ఎస్ అరిధమాన్ చేరికతో భారత నౌకాదళం యొక్క అణు త్రయం సామర్థ్యం మరింత బలోపేతం కానుంది. భూమి, ఆకాశం మరియు సముద్రం నుంచి అణు క్షిపణులను ప్రయోగించగల సామర్థ్యం కలిగిన అతికొద్ది దేశాల సరసన భారతదేశం సగర్వంగా నిలుస్తోంది. ఇది సముద్ర గర్భంలో సుదీర్ఘకాలం పాటు ఉండి శత్రువులకు చిక్కకుండా మెరుపు దాడులు చేయగల సామర్థ్యం కలిగి ఉంది. దేశ ప్రజలందరూ ఈ చారిత్రాత్మక సందర్భాన్ని గర్వంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. పటిష్టమైన రక్షణ వ్యవస్థే దేశ ఆర్థికాభివృద్ధికి మరియు శాంతికి పునాది అని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.

## ఆర్మీ మెడికల్ కార్ప్స్‌కు శుభాకాంక్షలు

**న్యూఢిల్లీ:** ఆర్మీ మెడికల్ కార్ప్స్ 262వ స్థాపన దినోత్సవం సందర్భంగా భారత తీర రక్షక దళ డైరెక్టర్ జనరల్ పరమేష్ శివమణి మరియు సిబ్బంది అభినందనలు తెలిపారు. దేశ రక్షణలో భాగంగా వైద్య సేవలు అందిస్తున్న సైనిక వైద్యులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్మీ మెడికల్ కార్ప్స్ సైనికులకు మాత్రమే కాకుండా పౌరులకు కూడా అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందింది. యుద్ధ సమయాల్లో, అత్యవసర పరిస్థితుల్లో వారి సేవలు అమూల్యమని పేర్కొన్నారు. వైద్య సేవలందించడంలో ఈ విభాగం చూపుతున్న నైపుణ్యం, అంకితభావం ప్రశంసనీయమని తెలిపారు. నిరంతరం సేవలందిస్తూ ప్రాణాలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఆర్మీ మెడికల్ కార్ప్స్ వైద్య సిబ్బంది కఠిన పరిస్థితుల్లో కూడా తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తున్నారని తెలిపారు. వారి సేవలు దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. సేవ, కరుణ, నిబద్ధతతో పనిచేస్తున్న ఈ వైద్య యోధులు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. వారి కృషి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాగే సేవలందిస్తూ దేశానికి మరింత గౌరవం తీసుకురావాలని ఆకాంక్షిస్తూ ఆర్మీ మెడికల్ కార్ప్స్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతిభ కనబరిచి ఎస్.బి.ఐ.క్లర్క్‌గా నిలిచిన కొండాపూర్ యువతి మాలవత్ సుగుణ



**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (మన వార్త) ఏప్రిల్ 03** నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన యువతి మాలవత్ సుగుణ తన కష్టపాటు, పట్టుదలతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్.బి.ఐ)లో క్లర్క్ ఉద్యోగాన్ని సాధించి విశేష ప్రతిభ కనబరిచింది. పేద కుటుంబంలో జన్మించిన ఆమె, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూనే చదువును కొనసాగించి ఈ స్థాయికి చేరుకోవడం గమనార్హం. చిన్ననాటి నుంచే అనేక కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ, తన లక్ష్యంపై దృష్టి సారించి నిరంతరం శ్రమించిన సుగుణ, పోటీ పరీక్షల్లో విజయాన్ని సాధించి బ్యాంకింగ్ రంగంలో అడుగుపెట్టింది. ఆమె సాధించిన ఈ విజయంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇంకా, ఆమెకు సొంత జిల్లా అయిన నిజామాబాద్‌లోనే పోస్టింగ్ రావడం మరింత సంతోషాన్ని కలిగిస్తోంది. స్థానిక ప్రజలు, బంధుమిత్రులు ఆమె విజయాన్ని ప్రశంసిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. మాలవత్ సుగుణ విజయం సమాజానికి ఒక స్ఫూర్తిదాయక సందేశాన్ని అందిస్తోంది పరిస్థితులు ఎలా ఉన్నా, కష్టపడి ప్రయత్నిస్తే విజయాన్ని సాధించవచ్చని ఆమె మరోసారి నిరూపించింది.

## బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి ఘనంగా నిర్వహణ




**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (మన వార్త) ఏప్రిల్ 03** మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో బహుజన వీరుడు, గౌడ జాతి గర్వకారణమైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు పాపన్న గౌడ్ సేవలను స్మరించుకుంటూ ఆయన పోరాట స్ఫూర్తిని కొనియాడారు. సమాజ అభివృద్ధికి ఆయన చూపిన మార్గాన్ని అందరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు కిషోర్ గౌడ్, రాజేశ్వర్ గౌడ్, కళ్యాణ్ గౌడ్, సందీప్ గౌడ్, ప్రసాద్ గౌడ్, శేఖర్ గౌడ్, సాయికుమార్ గౌడ్, మహేష్ గౌడ్, రవికాంత్ గౌడ్, రజనీకాంత్ గౌడ్ తదితరులతో పాటు కౌండిన్య సేన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బయ్యారం గ్రామానికి చెందిన లబ్ధిదారునికి సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కు పంపిణీ

**– ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిది...**
**– ఎం.ఎల్.సి. డాక్టర్ వంటేరు యాదవరెడ్డి...**

**గజ్వేల్, ఏప్రిల్ 03 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బయ్యారం గ్రామానికి చెందిన గోపు



ఎలియాస్ రెడ్డికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సి.ఎం.ఆర్.ఎఫ్) చెక్కును శుక్రవారం నాడు అందజేశారు. గత ఏడాది అనారోగ్యానికి గురైన ఎలియాస్ రెడ్డి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం కోరుతూ ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తును పరిశీలించిన ప్రభుత్వం, బాధితుడికి సహాయ నిధిని మంజూరు చేసింది. ఈ మేరకు శుక్రవారం గజ్వేల్‌లో ఉమ్మడి మెదక్ జిల్లా ఎం.ఎల్.సి. డాక్టర్ వంటేరు యాదవరెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారునికి సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.సి. మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం ఎంతో ఊరటనిస్తుందని, ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. తమకు ఆర్థికంగా అండగా నిలిచిన ప్రభుత్వానికి, సహాయం మంజూరు అయ్యేలా కృషి చేసిన నాయకులకు లబ్ధిదారుడు ఎలియాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**– మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్...**

**జహీరాబాద్, ఏప్రిల్ 3:(మన వార్త):** ప్రజా సమస్యల పరిష్కారానికి శ్రాయశక్తులా కృషి చేస్తామని జహీరాబాద్



పురపాలక సంఘం చైర్మన్ యండి యూనుస్, వైస్ చైర్మన్ కొత్తకాపు శిరీష సురేందర్ రెడ్డి అన్నారు. పురపాలక సంఘం లోని 15, 16, 17 వార్డులలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో యండి యూనుస్ ముఖ్య అతిథిగా, అతిథిగా కొత్తకాపు శిరీష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వార్డు సభలలో వారు విడి విడిగా మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వివిధ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. ప్రజల ముంగిటకే పాలనను తీసుకువచ్చి, వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఆయా వార్డుల్లోని కాలనీలలో పర్యటించి, స్థానికంగా నెలకొన్న తాగునీరు, డ్రైనేజీ, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని, వార్డుల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పురపాలక సంఘం కమిషనర్ జైత్ రాం మాట్లాడుతూ స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మల్కాజిగిరిలో మౌనిక భబితకు బిగ్ పోస్టు డీసీసీ జనరల్ సెక్రటరీగా నియామకం!



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, ఏప్రిల్ 3 మన వార్త** :మల్కాజిగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి కొత్త ఊపు తెచ్చే పరిణామంగా, వెంకటాపురం డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకురాలు మౌనిక భబితకు డీసీసీ (జిల్లా కాంగ్రెస్ కమిటీ) జనరల్ సెక్రటరీగా కీలక బాధ్యతలు అప్పగించారు. తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఈ నియామకానికి సంబంధించి అధికారిక ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ నిర్ణయం జిల్లాలో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపడంతో పాటు, మహిళా నాయకత్వానికి పార్టీ ఇస్తున్న ప్రాధాన్యతను మరింత బలంగా ప్రతిబింబిస్తోంది. మౌనిక భబిత మాట్లాడుతూ. మైనంపల్లి హనుమంతరావు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ కోసం గ్రాస్‌రూట్ స్థాయిలో నిరంతరం శ్రమిస్తూ, ప్రజల మధ్య చురుకైన నాయకురాలిగా పార్టీలో పని చేశాను అని తెలిపారు . ముఖ్యంగా వెంకటాపురం డివిజన్ పరిధిలో ప్రజా సమస్యలపై స్పందిస్తూ, స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, మహిళల హక్కుల కోసం పోరాటం చేయడం, యువతకు అవకాశాలు కల్పించేందుకు కృషి చేయడం వంటి అంశాలలో ఆమెకు ప్రత్యేక గుర్తింపు ఏర్పడింది. పార్టీ కార్యక్రమాలు, సమావేశాలు, ఆందోళనలు, సేవా కార్యక్రమాల్లో ఆమె చురుకైన పాత్ర పోషిస్తూ, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తూ వచ్చారు. ఈ క్రమంలోనే పార్టీ ఉన్నత నాయకత్వం ఆమె కృషిని గుర్తించి ఈ కీలక బాధ్యతలను అప్పగించడం జరిగింది. ఈ నియామకం పై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ, మౌనిక భబిత నాయకత్వంలో పార్టీ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మహిళా నాయకత్వానికి ప్రాధాన్యం ఇస్తూ పార్టీ తీసుకున్న ఈ నిర్ణయం భవిష్యత్తులో మరింత మంచి ఫలితాలు ఇస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి, మౌనిక భబిత నియామకం మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీలో కొత్త ఉత్సాహాన్ని నింపడంతో పాటు, మహిళా శక్తికి మరో గుర్తింపుగా నిలిచింది.

## కీర్తన పెళ్లికి పుస్తె మట్టెలు అందజేసిన లీలా గ్రూప్ చైర్మన్...



**చిన్న శంకరంపేట ఏప్రిల్ 3 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట గ్రామానికి చెందిన రేణుక వెంకటయ్య కూతురు నిరుపేద వధువు కీర్తన పెళ్లికి లీల గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ పుస్తె మట్టెలను బహుకరించారు, లీల గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ గ్రామాలలో పర్యటిస్తూ పేదవారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తూ, పేదింటి వధువులకు పుస్తె మట్టేలు అందజేస్తూ సేవా కార్యక్రమాల్లో దూసుకుపోతున్నారు. గ్రామాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి తానే స్వయంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుంది, అదేవిధంగా పేదింటి ఆడపడుచుల వివాహాలకు ఆ కుటుంబానికి కొంతైనా భారం తగ్గే విధంగా తన సొంత డబ్బులు వెచ్చించి పుస్తె మట్టెలను అందిస్తున్నారు, చిన్న శంకరం పేట గ్రామానికి చెందిన సఫాయి కార్మికుడు వెంకటయ్య కూతురు కీర్తన వివాహానికి ఆయన పుస్తె మట్టెలను అందించడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆ భగవంతుడు ఆయనకు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు కల్పిస్తూ సేవా రంగంలో మరింత ముందుకు సాగే విధంగా భగవంతుడు ఆయనకు సహకరించాలని వారు భగవంతుని కోరుకున్నట్లు వధువు కుటుంబ సభ్యులు తెలిపారు.

## శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో స్వామి అమ్మవార్ల వస్త్రాలు రసీదులు ఆలయ ఈవో పరిశీలన...



**వేములవాడ ఏప్రిల్ 03 (మన వార్త)**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం మరియు ఇతర అనుబంధ ఆలయాలలో భక్తులు స్వామి-అమ్మవార్లకు కానుకగా సమర్పించే వస్త్రాల టెండర్ కాలపరిమితి ముగియడంతో ఆలయ అధికారులు వాటిని ఆలయం నుండి సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా సేకరించిన వస్త్రాలు రసీదులతో సక్రమంగా నమోదు చేసి భద్రంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని ఆలయ ఈవో రమాదేవి స్వయంగా పరిశీలించారు. ఆలయ ఆస్తులు మరియు భక్తుల కానుకలు సముచితంగా భద్రపరచాలని అధికారులకు సూచించారు.

## కోడె ఆరోగ్యం పై ఆలయ ఈవో ప్రత్యేక శ్రద్ధ వెటర్నరీ వైద్య పరీక్షలు నిర్వహణ...



**వేములవాడ ఏప్రిల్ 03 (మన వార్త )**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తులు స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కులు చెల్లించుకునే ఆనవాయితీ కొనసాగుతోంది. శుక్రవారం ఆలయంలో నిర్వహణ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్న సందర్భంగా ఆలయ ఈవో .రమాదేవి ఒక కోడె నీరసంగా ఉన్నట్లు గమనించారు. వెంటనే స్పందించి , ఆ కోడెను ఆలయంలో విశ్రాంతి కోసం ఏర్పాటు చేసిన గోశాలకు తరలించి వెటర్నరీ డాక్టర్‌ను పిలిపించి వైద్య పరీక్షలు నిర్వహింపజేశారు. డాక్టర్ కోడె ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి తగిన చికిత్స అందించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రమాదేవి ఆలయ సిబ్బందికి, వెటర్నరీ వైద్యులకు కోడెల సంరక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచనలు చేశారు. భక్తులు మొక్కుల రూపంలో తీసుకువచ్చే కోడెల ఆరోగ్యం మరియు సంరక్షణపై ఆలయ యాజమాన్యం ఎల్లప్పుడూ జాగ్రత్తలు తీసుకుంటుందని తెలిపారు. భక్తుల విశ్వాసాన్ని గౌరవిస్తూ కోడెలకు తగిన ఆహారం, విశ్రాంతి మరియు వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే ఆలయానికి తీసుకువచ్చే కోడెలు ఆరోగ్యంగా ఉండేలా భక్తులు ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ అధికారులు సూచించారు.

## భక్తులకు చల్లని త్రాగునీరు అందించేందుకు భీమేశ్వర ఆలయంలో చలివేంద్రం ప్రారంభం...



**వేములవాడ ఏప్రిల్ 03 (మన వార్త )**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని భక్తులకు చల్లని త్రాగునీరు అందించే ఏర్పాట్లు చేశారు. ఆలయంలో ఏర్పాటు చేసిన జల ప్రసాద కేంద్రం ప్లాంట్ ద్వారా కూలర్లకు నల్లల ద్వారా త్రాగునీరు అందిస్తూ భక్తులకు సౌకర్యం కల్పిస్తున్నారు. అలాగే సేవా వాలంటీర్ల సహకారంతో అవసరమైన ప్రాంతాల్లో కూల్ బబుల్స్ ఏర్పాటు చేసి భక్తులకు సులభంగా నీరు అందే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నటరాజ స్వామి విగ్రహం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆలయ ఈవో రమాదేవి ప్రారంభించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఆలయ పరిసరాల్లోని ఇతర ప్రాంతాల్లో కూడా అవసరాన్ని బట్టి మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేస్తామని ఈవో తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు, అలాగే విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి త్రాగునీరు అందుబాటులో ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, సేవా వాలంటీర్లు పాల్గొన్నారు

## గద్దర్ ఫౌండేషన్ సభను విజయవంతం చేయాలి



**రాయపోల్ ఏప్రిల్ 3 మన వార్త:**గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 6న హైదరాబాద్ లో జరిగే ప్రశ్నించే గొంతులు సాధించిన విజయాలపై రాష్ట్ర స్థాయి సభను జయప్రదం చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, పిలుపునిచ్చారు. గద్దర్ ఫౌండేషన్ పోస్టర్ ను శుక్రవారం రాయపోల్ అంబేద్కర్ విగ్రహం వద్ద విడుదల చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాకు గద్దర్ అన్న పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజా యుద్ధ నౌక గద్దర్ పై కాల్పులు జరిగిన రోజున గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సభను నిర్వహిస్తారని తెలిపారు. ఈ దినాన్ని గద్దర్ పునర్జన్మ దినంగా సైతం పాటిస్తారని తెలిపారు. ఏప్రిల్ 6న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం ఐదు గంటల నుండి జరిగే ప్రశ్నించే గొంతులు సాధించిన విజయాల సభకు ప్రతి ఒక్కరు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ గ్రామ సర్పంచ్ మాసంపల్లి రాజు, ప్రజా సంఘాల నాయకులు పుట్ట రాజు, బ్యాగరి సతీష్, బ్యాగరి విష్ణు, బ్యాగరి నవీన్ మాసంపల్లి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు సౌకర్యాలపై ఈవో పర్యవేక్షణ...



**వేములవాడ ఏప్రిల్ 03 మన వార్త** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ఈవో ఎల్. రమాదేవి శుక్రవారం ఆలయాన్ని సందర్శించి పర్యవేక్షణ నిర్వహించారు. హాలిడేస్ సందర్భంగా ఆలయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులతో మాట్లాడి వారికి ఇంకా ఎలాంటి సౌకర్యాలు అవసరమో అడిగి తెలుసుకున్నారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని చిన్నపిల్లలు ఎండలో ఎక్కువసేపు తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. అలాగే ఆలయంలో తాగునీరు, విశ్రాంతి ఏర్పాట్లు, క్యూలైన్ నిర్వహణ వంటి అంశాలను పరిశీలించి భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించాలని సంబంధిత సిబ్బందికి ఈవో సూచించారు.

# గ్రామసభ నిర్వహించిన దిడ్గి సర్పంచ్




**జహీరాబాద్, ఏప్రిల్ 3 (మన వార్త):** జహీరాబాద్ మండలం దిడ్గి గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ టేకూరు జగదాంబ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. గ్రామ ఉపసర్పంచ్ సొన్నాయిల సురేష్, పంచాయతీ కార్యదర్శి బి రమ్య, జీపీఓ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టేకూరు సోమప్ప, వార్డు సభ్యులు, అంగన్ వాడి ఉపాధ్యాయులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో సర్పంచ్ జగదాంబ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామ సభ నిర్వహించినట్లు పేర్కొన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.

# హుజూరాబాద్‌లో బంద్ విజయవంతం..



**జమ్మికుంట/ హుజూరాబాద్,ఏప్రిల్ 03( మన వార్త ప్రతినిధి ):** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లో ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ ఏర్పాటు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మరియు జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన బంద్ విజయవంతమైంది. హుజురాబాద్ పట్టణంలోని వ్యాపార, వాణిజ్య రంగాలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, హుజురాబాద్ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని అన్నారు. దేశానికి నాణ్యమైన విత్తనాలను అందించే ఈ ప్రాంతంలోని వ్యవసాయ భూములు నాశనం అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని, లేదంటే భవిష్యత్తులో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ నెల 7, 8 తేదీల్లో అఖిలపక్షం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమంలో రెండు రోజుల పాటు పాల్గొంటానని తెలిపారు. బంద్‌కు సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పోరాట స్ఫూర్తికి ప్రతీక దొడ్డి కొమురయ్య...



**-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్...**

**-ఐడీఓసీలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు....**

**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ -3 (మన వార్త )** పోరాట స్ఫూర్తికి ప్రతీక దొడ్డి కొమురయ్య అని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం నిర్వహించగా, అదనపు కలెక్టర్ హాజరై దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి అధికారులతో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తిని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి సౌజన్య, ఉద్యానవన శాఖ జిల్లా అధికారి శరత్, ఎగుట్ల కనకయ్య, నాగం కుమార్, చిమల్ల మల్లేశం,స్తంబ లచ్చయ్య , వేముల నాగరాజు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సలహాదారు నరేందర్ రెడ్డిని కలిసిన ప్రణవ్...


**- డంప్ యార్డ్ ప్రతిపాదన హుజూరాబాద్ నుండి వెనక్కి తీసుకోండి...**



**జమ్మికుంట/హుజూరాబాద్,ఏప్రిల్03( మన వార్త ప్రతినిధి):** హుజూరాబాద్ పట్టణ పరిధిలోని సిర్సపల్లి శివారులో నిర్మించ తలపెట్టిన డంప్ యార్డ్ ప్రతిపాదన వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వ సలహాదారు,రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ ని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ కలిసి దాని వల్ల వచ్చే అనర్థాలను,ఇతర ప్రాంతాలకు తరలిస్తే ప్రజలకు ఎంత ఉపయోగమో వివరించారు. ఈ ప్రాంతం వ్యవసాయానికి మూలాధారమని ప్రజల మనోభావాలు అర్థం చేసుకొని, ఈ వేస్ట్ టు ఎనర్జీ యార్డుతో జనాలతో పాటు,వాటి వ్యర్థాల వల్ల పంట పొలాలకు కూడా ఇబ్బందులు తలెత్తుతాయని తెలిపారు. జనావాసాల మధ్య కాకుండా వేరేచోటుకి దీన్ని మార్చాలని కోరారు. ఈ విషయమై ఇప్పటికే వారంలో రెండవ సారి కలిశామని దీనిపై ఎలాంటి ముందుకు వెళ్లొద్దని,సీఎం దృష్టికి ఈ విషయం తెలపాలని కోరారు.

# రైతు బిడ్డ పెళ్లికి డెయిరీ అండదండలు..

**-కళ్యాణమస్తు పథకం కింద పుస్తె మట్టెలు అందజేత...**



**ఇల్లంతకుంట,ఏప్రిల్ 03 (మన వార్త ప్రతినిధి);** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని తాళ్లపల్లి గ్రామానికి చెందిన పాడి రైతు పల్లె కమలాకర్ రెడ్డి□పద్మ దంపతుల కుమార్తె అంజలి వివాహానికి కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు అందజేశారు. డెయిరీ రూట్ సూపర్వైజర్ వెంకట్ రామ్ రెడ్డి ఈ సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కరీంనగర్ డెయిరీ రైతుల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. అందులో భాగంగా కళ్యాణమస్తు పథకం కింద పాడి రైతుల కుమార్తెల వివాహాలకు పుస్తె మట్టెలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఐ అధ్యక్షుడు అబ్బు పద్మ నర్సింహారెడ్డి,కార్యదర్శి రాజిరెడ్డి,డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లం పానకం వితరణ చేసిన అయిత రమేష్ గుప్తా



**మన వార్త ప్రతినిధి/గంభీరావుపేట ఏప్రిల్ 3** గంభీరావుపేట మండల కేంద్రంలోని శుక్రవారం రోజున గరుడ సేవ కార్యక్రమంలో భక్తులకు అయిత రమేష్ గుప్తా బెల్లం పానకం అందజేశారు ప్రతి సంవత్సరం వారి కుటుంబ సభ్యులు అందరూ కలిసి గరుడ సేవ రోజు అందజేస్తారు శ్రీ సీతారామచంద్ర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని భక్తులు కోరారు

# క్రీస్తు పడిన శ్రమలను స్మరిస్తూ సాగిన సిలువ ప్రదర్శన



**-హృదయాన్ని కదిలించిన సిలువ ప్రదర్శనలు....**

**-గుడ్ ఫ్రైడే సందర్భంగా భక్తులతో కిటకిటలాడిన చర్చిలు...**

**మధిర, ఏప్రిల్ 3( మన వార్త):** మధిర మండల వ్యాప్తంగా గుడ్ ఫ్రైడే వేడుకలు శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. లోక రక్షకుడైన యేసు క్రీస్తు మానవాళి పాప విముక్తి కోసం సిలువపై ప్రాణత్యాగం చేసిన రోజును స్మరిస్తూ క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మధిర ఆర్.సి.యం చర్చి,బయ్యారం చర్చిల క్రైస్తవ సోదరీ,సోదరులు మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై భారీ సిలువ ప్రదర్శన నిర్వహించారు. సిలువ ప్రదర్శనలు చూపారులు హృదయాలను కదిలించాయి. క్రీస్తు పడిన శ్రమలను స్మరిస్తూ సాగిన ఈ ప్రదర్శనలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లోని చర్చిలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా పాస్టర్లు క్రీస్తు త్యాగ నిరతిని,ఆయన బోధించిన ప్రేమ,కరుణ సందేశాలను వివరించారు.

# సిఎంను కలిసిన ఎన్.డి.డి.బి చైర్మన్..ఢిల్లీ మదర్ డెయిరి చైర్మన్...

**-సహకార సంఘాలను బలోపేతం చేయలని విజ్ఞప్తి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ లోని జూబ్లీ హిల్స్ లోని ఆయన నివాసంలో నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ చైర్మన్ డాక్టర్ మీనేష్ షా , మదర్ డైయిరీ ఢిల్లీ చైర్మన్ జయతీర్థా చారి లతో కలసి ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య శుక్రవారం రోజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పాడి పరిశ్రామ అభివృద్ధి పైన చర్చించారు. రాష్ట్రంలో మదర్ డైయిరీ , పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం పాలు ఉత్పత్తి పెంపు , రైతులకు ప్రోత్సాహకాలు , మదర్ డెయిరీ మౌలిక వసతుల విస్తరణ , సహకార సంఘాల బలోపేతం వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు. అలాగే డెయిరీ రంగంలో పెట్టుబడులు పెంచడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పించడంపై కూడా దృష్టి సారించారు. ఈ సమావేశంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి , ప్రిన్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి , మదర్ డెయిరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.



# తొండలగోపవరం లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు

**-పేదవాడి సొంతింటి కలను నెరవేర్చిన ఉపముఖ్యమంత్రిమల్లు భట్టి విక్రమార్క కి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేసిన లబ్ధిదారులు...**



**మధిర ఏప్రిల్ 3( మన వార్త):** ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకంలో ఎంపికైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకున్న మధిర మండలం తొండల గోపవరం గ్రామపంచాయతీలో చేబ్రోలు సాంబయ్య దంపతులు గృహప్రవేశం సందర్భంగా ఈరోజు మండల కాంగ్రెస్ నాయకులు మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ సర్పంచ్ షేక్ కన్నశీ సాహెబ్ గ్రామ శాఖ అధ్యక్షులు చేబ్రోలు కృష్ణ నరెడ్ల వెంకటరెడ్డి వాసిరెడ్డి రవికుమార్ సందర్శించి వారికి శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు బొబ్బిళ్ళ వీరవెంకయ్య మేడేపల్లి భవాని శివకృష్ణ కాశిబోయిన అరుణ చేబ్రోలు యాలాద్రి బొబ్బిళ్ళ రాంబాబు వాసిరెడ్డి వెంకటరావు సూర్యదేవర వెంకటేశ్వరరావు నల్లమల బాబురావు ఇతరులు పాల్గొని నూతన గృహప్రవేశం చేసిన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసినారు

# తొలి అమర వీరుడు దొడ్డి కొమురయ్యకు ఘన నివాళులు..



**-పొత్తూరులో విగ్రహం వద్ద స్మరణ సభ..**

**ఇల్లంతకుంట,ఏప్రిల్ 03 (మన వార్త ప్రతినిధి);** తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమర వీరుడిగా గుర్తింపు పొందిన దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు గ్రామంలో ఆయన విగ్రహం వద్ద శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు,నాయకులు కలిసి పూలమాలలు వేసి కొమురయ్య సేవలను స్మరించుకున్నారు. నల్గొండ జిల్లాకు చెందిన రైతు కుటుంబంలో 1920 ఏప్రిల్ 4న జన్మించిన దొడ్డి కొమురయ్య,నిజాం పాలనలో రైతులపై కొనసాగిన దోపిడీ,దౌర్జన్యాలకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో చురుకుగా పాల్గొన్నారు. 1946 జూలై 4న నిజాం సైన్యం కాల్పుల్లో వీరమరణం పొందిన ఆయనను తెలంగాణ తొలి అమర వీరుడిగా గుర్తించారు. ఈ కార్యక్రమంలో గుంటి పాపయ్య,మొండయ్య,వెంకటి,ఈరు లింగయ్య,పోలే కొమరయ్య,ఒట్టే మహేష్,గుంటి మహేష్,ఒట్టే రాములు, వార్డు సభ్యుడు గుంటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారిని దర్శించుకున్న కొండూరు రవీందర్రావు



**మన వార్తా ప్రతినిధి/గంభీరావుపేట ఏప్రిల్ 3** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ సీతారామ స్వామి బ్రహ్మోత్సవాలు నేత్రపర్వతంగా జరుగుతున్నవి స్వామివారి ఉత్సవ మూర్తులను ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి గరుడ రథోత్సవం పై పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు భాజా భజంత్రీలు మంగళ వాయిద్యాలు భక్తుల రామనామ స్మరణతో స్వామివారిని ఊరేగించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాస్కాప్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు తో పాటు సెస్ డైరెక్టర్ నారాయణరావు టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దర్శించుకొని స్వామివారి ఆశీర్వాదం పొందారు అనంతరం మహిళలు మంగళహారతులతో పెద్ద ఎత్తున స్వామివారికి స్వాగతం పలికారు ఆలయ కమిటీ చైర్మన్ మల్లు గారి నర్సాగౌడ్ మాట్లాడుతూబ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడ రథోత్సవానికి చుట్టుపక్కల గ్రామాల నుండి కాకుండా వివిధ జిల్లాల నుండి హాజరయ్యే భక్తతునానికి అన్ని విధాలు సదుపాయాలు ఏర్పాటు చేశామని వారు పేర్కొన్నారు స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు అంతే కా కుండా యువసేన 99 యూత్ అసోసియేషన్ వారి తరఫున పులిహోర అందించినందుకు గాను వారికి ఎల్లవేళలా ఆ శ్రీరామచంద్రమూర్తి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని కోరారు

# గ్రామ పురోహితుడు రాచర్ల పార్థసారథి శర్మ మజ్జిగ వితరణ




**మన వార్త ప్రతినిధి/గంభీరావుపేట ఏప్రిల్ 3** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని గరుడ సేవ కార్యక్రమంలో గ్రామ పురోహితుడైన పార్థసారథి శర్మ (రాజు పంతులు) భక్తులకు మజ్జి క వితరణ చేశారు ప్రజాహితం మా అభిమతం అనే గ్రూపు స్థాపించి రాజు పంతులు భక్తులకు గరుడ సేవ అనంతరం మజ్జిగ ప్రసాదం అందించారు వారికి వారి కుటుంబానికి ఆ సీతారామచంద్రస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని భక్తులు కోరారు

## హనుమాన్ జయంతి సందర్భంగా స్వాములకు పాలు పండ్లు పంపిణీ



**మన వార్త ప్రతినిధి/గంభీరావుపేట ఏప్రిల్ 2**గంభీరావుపేట మండల కేంద్రంలోని ఉస్మాన్ పూరాలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హనుమాన్ మాల ధారులైన స్వాములకు పండ్లు మరియు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు హమీద్ వార్డు సభ్యులు ఆమెర్ యువకులు అదిప్ అర్మాన్ జవాద్ అహ్మద్ అజీమ్ సూఫియాన్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.....

## మల్కాజ్‌గిరిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**-9 మందికి 3.72 లక్షల ఆర్థిక సహాయం...**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఏప్రిల్ 3 మన వార్త** :మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయం లో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్ ) చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారు లకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మొత్తం 9 మంది లబ్ధిదారులకు 3,72,000 విలువైన ఆర్థిక సహాయం అందించబడింది. అవసర సమయంలో ప్రభుత్వం అందించే ఈ సహాయం పేద ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. డివిజన్ వారీగా లబ్ధిదారులు మచ్చ బొల్లారం డివిజన్ వెంకటాపురం డివిజన్ మొత్తం 2,25,000 ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి అర్హుడికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందేలా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తుందనే నమ్మకాన్ని ఈ కార్యక్రమం మరింత బలపరిచిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, శ్రీధర్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్, శ్రీనివాస్, సురేష్, మోసిన్, సోమయ్య, రాజు, అరవింద్, పవన్ కుమార్, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆడబిడ్డ పెళ్లికి అండగా కౌన్సిలర్ జగపతి...



**మొయినాబాద్ ఏప్రిల్ 03:మన వార్త ప్రతినిధి** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అప్పోజిగూడ 19వ వార్డు కౌన్సిలర్ కల్లెంల జగపతి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఆడపిల్ల పెళ్లికి తల్లి దీవెన పథకం కింద 41,000/- రూపాయలు అందజేస్తానని చెప్పిన మాటను నిలబెట్టుకుంటూ, ఈరోజు మన గ్రామ వాస్తవ్యులు వజ్రలింగం హేమలత గార్ల కుమార్తె సింధుజ వివాహ సందర్భంగా చెక్కును 41,000/- రూపాయలు అందజేయడం జరిగింది. ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఆడపిల్ల పెళ్లికి అన్నగా అండగా ఉంటానని కౌన్సిలర్ జగపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు...

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు ..




**జమ్మికుంట, ఏప్రిల్ 03( మన వార్త ప్రతినిధి):**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకొని జమ్మికుంట తహసిల్దార్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పాల్గొని సిబ్బందితో కలసి దొడ్డి కొమురయ్య చిత్రపటాని పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి పోరాడిన తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య కొనియాడారు. వెట్టి చాకిరీ విముక్తికి, దోపిడీలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి అమరుడైన ఆయన సాహసం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు గోపు తిరుపతి,ఎగిత అశోక్,కోరే రవీందర్,కొమురయ్య,కుమార్,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అపర భద్రాద్రిలో చంద్ర రథోత్సవానికి ( పెద్ద రథం )సిద్ధం



**ఇల్లందకుంట,ఏప్రిల్ 03( మన వార్త ప్రతినిధి ):**ఇల్లందకుంట అపర భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా అత్యంత ముఖ్య ఘట్టం చంద్ర రథోత్సవం ( పెద్ద రథం ) నిర్వహణకు దేవస్థానం కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసింది. ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు, ఆలయ కార్యనిర్వాహణ అధికారి సుధాకర్ కమిటీ సభ్యులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భక్తుల కోసం క్యూలైన్లు, ఎండ నుండి రక్షణకు వైట్ పాండాలు, త్రాగునీటి సదుపాయం, ప్రాథమిక వైద్య సేవలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. శుక్రవారం రాత్రి 11 గంటల నుండి శనివారం మధ్యాహ్నం 3 గంటల వరకు స్వామివారు చంద్రరథంపై ఆశీనులై భక్తులకు దర్శనమివ్వనున్నట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 4 గంటల తరువాత ఒగ్గు కళాకారుల ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించనున్నారు. తరువాత భక్తుల జయజయధ్వానాల మధ్య పెద్ద రథోత్సవం దేవస్థానం మాడవీధుల గుండా ఘనంగా ఊరేగింపుగా సాగనుంది. ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కరుణాకటాక్షాలు పొందాలని ఆలయ అధికారులు కోరారు. దేవస్థానానికి అన్ని ప్రాంతాల నుండి ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గోడిశాల పరమేష్, కిరణ్, చిరంజీవి, గోపాల్ కిషన్, ఆలయ అధికారులు మోహన్, సురేందర్, మల్లారెడ్డి గ్రామ ప్రజలు రామ్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## యాదాద్రీశున్నీ దర్శించుకున్న భువనగిరి ఎమ్మెల్యే దంపతులు..



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుటుంబ సమేతంగా శుక్రవారం రోజు యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు స్వాగతం పలికి వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆలయ కార్యనిర్వాహన అధికారులు ఎమ్మెల్యే దంపతులకు స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మా కుమారుడి వివాహం అనంతరం మొదటిసారి లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకోవడం జరిగిందని, లక్ష్మీ నరసింహుడి ఆశీస్సులతో భువనగిరి నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్లతో అదనపు కలెక్టర్ ముఖాముఖి...

**-పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్స్ కు సూచన...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03** అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎ. భాస్కర్ రావు జిల్లాలోని అన్ని పురపాలక సంఘాల మున్సిపల్ కమిషనర్లతో ముఖాముఖి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పురపాలక సంఘాలలో జరుగుచున్న పలు అభివృద్ధి పనులపై చేపట్ట బోతున్న పనుల యొక్క పురోగతి పై సమీక్షిస్తూ పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయుటకు సంబంధిత కాంట్రాక్టర్స్ తో సమావేశం ఏర్పాటు చేసుకొని వారికి తగిన సూచనలు ఆదేశాలు ఇవ్వవలసిందిగా తెలియజేస్తూ వారికి కేటాయించిన పనులను నిర్ణీత కాలంలోపు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులను పూర్తి చేయవలసిందిగా తెలిపారు. అదేవిధంగా వేసవి కాలం దృష్ట్యా ఏ మున్సిపాలిటీలో కూడా నీటి ఎద్దడి ఉండ కూడదని ప్రజలందరికీ పూర్తిస్థాయిలో నీటి సరఫరా చేయవలసిందిగా అందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు ముందస్తుగా చేసు కోవాల్సిందిగా సూచించడం జరిగింది. అంతేకాకుండా పట్టణంలో పారిశుద్ధ్య పనులను కూడా ప్రతిరోజు క్రమం తప్పకుండా ముఖ్యంగా చెత్త కుప్పలు లేకుండా చూసుకోవాల్సిందిగా తెలిపారు. 5 శాతం రిబిట్ విషయమై కూడా ప్రజలందరికీ అవగాహన కల్పించి ఆస్తిపన్ను వసూళ్లు చేయవలసిందిగా కమిషనర్లు అందర్నీ ఆదేశించడం జరిగింది. అదేవిధంగా పన్నుల వసూలు కూడా నూటికి నూరు శాతం చేయవలసిందిగా సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని పురపాలక సంఘ కమిషనర్లు , పబ్లిక్ హెల్త్ డి ఈ ఈ , ఏఈ లు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణితనిఖీ చర్యలలో భాగంగా ఫిట్నెస్ లేని సాని డంపర్లను నిలిపివేసిన డిప్యూటీ డైరెక్టర్ మైన్ సేఫ్టీ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 3( మన వార్తా ప్రతినిధి** )సింగరేణి మణుగూరు ఏరియా పీకే ఓసి సెక్షన్-2 లో పనిచేస్తున్న విపిఆర్ దుర్గ (డీఐఎంపీఎల్) ఓబీ కంపెనీలో ఆదివారం జరిగిన ప్రమాద సంఘటన నేపథ్యంలో డిప్యూటీ డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ దిలీప్ కుమార్ రక్షణ తనిఖీ చర్యలు చేపట్టారు. ఈ తనిఖీలలో లో గుర్తించిన ఫిట్నెస్ సర్టిఫికేట్ మరియు అవసరమైన అనుమతులు లేని సుమారు వందకి పైగా సానీ డంపర్లను నిలిపివేశారు. గురువారం (రెండో తేదీ ) సెకండ్ షిఫ్ట్ బ్లాస్టింగ్ తర్వాత మొత్తం వాహనాల్లో కేవలం ముప్పై ఐదు భారీ డంపర్ లకే ఫిట్నెస్ అనుమతులు ఉన్నట్లు గుర్తించారు. మిగిలిన ఫిట్నెస్ లేని వాహనాల పనులను పూర్తిగా పార్కింగ్ యార్డ్కే పరిమితంఅయ్యేలా నిలిపివేశారు. ఈ ప్రమాద సంఘటన ఒక ఓబి వర్కర్ చనిపోయిన నేపథ్యంలో భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు, ప్రమాద సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని అనుక్షణం కార్మికులను సూపర్వైజర్లను అప్రమత్తం చేయాలని , వ్యక్తిగత రక్షణ పరికరాల ధరింపు, పని స్థలాలలో రక్షణ చర్యలు,హాల్ రోడ్స్, లైటింగ్, వాటర్ స్ప్రేయింగ్ తదితర అంశాలలో ప్రమాదాలు నివారణకు చేపట్టవలసిన రక్షణ చర్యలకు సంబంధించి తగు సూచనలతో కూడిన ఆదేశాలు ఓబి యాజమాన్యానికి జారీ చేసినట్లు తెలిసింది, అలాగే పర్యవేక్షణకు సంబంధించి సింగరేణి యాజమాన్యానికి కూడా తగు ఆదేశాలు అనగా కోల్ మైన్స్ రెగ్యులేషన్ (సిఎంఆర్ 2017) నిబంధనల ప్రకారం రక్షణ సూత్రాలు పాటించాలని ప్రతిరోజు క్రమం తప్పకుండా సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ (యస్ యం పి) స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ (యస్ ఓ పి) ప్రకారం గనిలో పనిలో గ్యారేజీలో అట్టి ఆదేశాలు అమలు చేయాలని లిఖితపూర్వక ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం.

## గంభీరావుపేట మండల మాదిగ హక్కుల దండోరా కమిటీ నియామకం




**మన వార్త ప్రతినిధి/గంభీరావుపేట ఏప్రిల్ 3** మాదిగ హక్కుల దండోరా గంభీరావుపేట మండల అధ్యక్షునిగా గ్యార శంకర్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా భరత్ కుమార్ మాదిగ ను నియమించినట్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూడేల్లి ప్రవీణ్ కుమార్ తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ కుమార్ మాదిగ ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాదిగ జాతి అభ్యున్నతి కోసం నాయకులు కృషి చేయాలని, జాతిని బలోపేతం చేసే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుండి సంస్థను బలోపేతం చేసి ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పని చేయాలని సూచించారు. మండల కమిటీ నియామక పత్రాలను ధర్మపురి లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ కుమార్ మాదిగ, రామకృష్ణ మాదిగ, జాతీయ సమన్వయ కర్త అందేలా భవన్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రోజా రాణి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూడేల్లి ప్రవీణ్ కుమార్, మోతే శ్రీకాంత్, అజ్మీరా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి...



**నార్సింగి ఏప్రిల్ 3( మన వార్త ప్రతినిధి)**మాజీ ప్రధాని దివంగత ఇందిరా గాంధీ నినాదమైన "గరీబీ హటావో" నిజం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నార్సింగి పట్టణ కేంద్రంలో అంబటి శ్రీనివాస్ కు మంజూరు అయి నిర్మాణం పూర్తి చేసుకుని శుక్రవారం నిర్వహించిన గృహ ప్రవేశ కార్యక్రమంలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెరుకు మాట్లాడుతూ ప్రతీ పెదోడికి ఉండే స్వంత ఇంటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. లబ్ధిదారుడు స్వీయ పర్యవేక్షణ లోనే తన ఇంటి నిర్మాణం జరిగేలా నేరుగా లబ్ధిదారునికే ఐదు లక్షలు ఇస్తున్నామని అన్నారు. 2029 వరకు స్వంత ఇల్లు లేని పెదోడు ఉండకూడదన్న లక్ష్యం తో కాంగ్రెస్ పార్టీ నిబద్ధత తో పని చేస్తుందని అన్నారు. మండలాన్ని అభివృద్ధిలో జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతా అని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. గృహప్రవేశం చేస్తున్న పరివారానికి శాలువా తో సన్మానించి చెరుకు శుభాకాంక్షలు తెలిపారు. తమ స్వంత ఇంటి కల నెరవేర్చినందుకు అంబటి శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సాహయోగం అందించిన చెరుకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృత్జతలు తెలిపారు. అనంతరం లక్ష విలువ చేసే సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను ఇద్దరు లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కన్నగారి సంపత్ రెడ్డి, వల్లూరు సర్పంచ్ పిపిరి వినోద్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, వార్డు సభ్యులు కటికె రాజేందర్, బాచి స్వామి, ఆటో జానీ, ఆకుల నరేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు రాజేష్ నాయకులు బాలరాజు గౌడ్, గోవర్ధన్, జహీర్, సుధాకర్, రాజేశ్వర్ గౌడ్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అస్సాం రాష్ట్రం దిబ్రూగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లను గెలిపించాలని మంత్రి సీతక్క ప్రచారం



**ములుగు జిల్లా ఏప్రిల్ 3 మన వార్తా ప్రతినిధి** అస్సాం రాష్ట్రంలోని దిబ్రూగర్ జిల్లా నహర్కటియా నియోజకవర్గంలో కాంగ్రెస్ తరపున మంత్రి సీతక్క విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుని కాంగ్రెస్ అభ్యర్థి ప్రణతీ ఫుకాన్‌కు భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ, నహర్కటియా ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. గతంలో ప్రజలకు సేవలందించిన అనుభవం ఉన్న నాయకురాలు ప్రణతీ ఫుకాన్‌ను గెలిపిస్తే నియోజకవర్గానికి మరింత అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించే శక్తి కాంగ్రెస్ పార్టీకే ఉందని, స్థానిక యువత, మహిళలు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బుడగజంగాలకురాజాధికారం కల్పించడమే మా లక్ష్యం అంటున్న జాతీయ అధ్యక్షుడు కోడిగంటి నరసింహ



**కల్వకుర్తి. ఏప్రిల్ 3 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలోని ఆర్ఎంబి గెస్ట్ హౌస్ లో బేడ బుడగ జంగాల సంఘం తాలూకా అధ్యక్షుడు కళ్యాణం వెంకటయ్య అధ్యక్షన రౌండ్ టేబుల్ సమావేశంనిర్వహించడంజరిగింది. ముఖ్య అతిథులుగా జాతీయ బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి అధ్యక్షుడుకోడిగంటినరసింహపాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఏ బి సి డి ఎస్సీ వర్గీకరణ ఏ5 గ్రూప్లో గ్రూప్లో ఏ5 గ్రూప్లో ఉన్న 15 కులాలలో మన్నే కులం పంబాల కులం విద్య ఉద్యోగాల్లో రాజకీయంగా ఆర్థికంగా లబ్ధి పొందిన కులాలు ఆ కులాలను రెండిటిని తొలగించాలి ఏ గ్రూప్లో ఒకటి శాతం ఉన్న రిజర్వేషన్లు మూడు శాతం పెంచాలి తెలంగాణ రాష్ట్ర మన ప్రాంత ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఈ సభ ద్వారా ఆయన దృష్టికి తీసుకెళ్లడానికి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పార్లమెంట్ సభ్యులు మల్లురవి లను ఈనెల చివరిలో జరిగే బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నాం. ఈ సభలో జాతీయ అధ్యక్షులు కోడి గంటి నరసింహ. వ్యవస్థాప అధ్యక్షులు సిరిగిరి మన్యం. రాష్ట్ర అధ్యక్షులు కడమంచి సహదేవ్. ప్రధాన కార్యదర్శి కళ్లెం శ్రీనివాసులు. యూత్ అధ్యక్షులు కడమంచి చెన్నయ్య. ఉమ్మడి మహబూబ్నగర్ అధ్యక్షుడు సిరిగిరి శీను. ఈ సభకు పెద్ద మొత్తంలో కళాకారులు యువత భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని ఈ సభకు ఎమ్మెల్యే ఎంపీలను పిలిచి మన బేడ బుడగ జంగాల రాజాధికారం గురించి మరియు కొన్ని ముఖ్య విషయాల గురించి వారి దృష్టికి తీసుకెళ్లి వారి ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లే విధంగా చూడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హాజరు అయిన ముఖ్యులు. రాష్ట్ర కార్యదర్శి చిత్తారి శ్రీనివాసులు. గౌరవ అధ్యక్షులు కొండపల్లి వెంకటయ్య. ఉపాధ్యక్షులు సిరిగిరి వెంకటయ్య. వెల్దండ అధ్యక్షులు వారణాసి రాములు. ముఖ్య సలహాదారులు కప్పెర చంద్రయ్య. యూత్ అధ్యక్షులు చిత్తారి శ్రీరాములు. ఉపాధ్యక్షులు కడమంచి వెంకటయ్య. శీను. వెంకటయ్య. సాంబయ్య. తదితరులు పాల్గొన్నారు

## పోలంపల్లిలో హై టెన్షన్ టవరెక్కి యువకుడు హల్చల్...



**చేగుంట ఏప్రిల్ 3( మన వార్త ప్రతినిధి)** మెదక్ జిల్లా చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో ఓ వ్యక్తి విద్యుత్ ట్రాన్స్మిషన్ టవర్ ఎక్కి ఆందోళనకు దిగడంతో కలకలం రేగింది. పోలంపల్లి గ్రామానికి చెందిన ప్రదీప్ అనే వ్యక్తి ఐదేళ్ల క్రితం తన భార్య పుట్టింటికి వెళ్లి తిరిగి రాలేదని, తనకు మస్కూరి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం విద్యుత్ ట్రాన్స్మిషన్ వైర్ టవర్ ఎక్కాడు. సమాచారం అందుకున్న వెంటనే ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకుని, గ్రామస్తులతో కలిసి ప్రదీప్ను సురక్షితంగా కిందకు దించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎలాంటి ప్రమాదం జరగకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తూ అవసరమైన జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నరు.

## ఇవాళ రాత్రి నుంచి రెండు రోజులపాటు మీ సేవలు బంద్..?

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03** కొత్త సాఫ్ట్వేర్ అప్లోడ్ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా మీసేవ కేంద్రాల్లో శుక్రవారం రాత్రి నుంచి అన్ని సేవలు నిలిచిపోనున్నాయి. షెడ్యూల్డ్ మెయింటెనెన్స్ కోసం ఈ తాత్కాలిక అంతరాయం ఏర్పడుతుందని మీసేవ నిర్వాహకులు తెలిపారు. కొత్త సాఫ్ట్వేర్ అప్డేట్ కావడానికి 36 గంటల సమయం పట్టనుంది. శనివారం , ఆదివారం సెలవులు కావడంతో , మీసేవలు సోమవారం ఉదయం నుంచి అందుబాటులోకి రానున్నాయి. ఈ విషయాన్ని గమనించి , సహకరించాలని నిర్వాహకులు ప్రజలకు సూచించారు

## నూతన వదు వరులను ఆశీర్వదించిన లక్ష్మీదేవిపేట సర్పంచ్ వంశావతి రమేష్



**వెంకటాపూర్ రామప్ప ఏప్రిల్ 3 మన వార్తా ప్రతినిధి** రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన గడ్డం శ్రీలత రమేష్ కుమారుడి వివాహం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్ప గార్డెన్ లో జరగగా వివాహానికి హాజరై నూతన వధూవరులు ఆశీర్వదించిన సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండ తిరుపతి తో పాటు తదితరులు హాజరయ్యారు

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి



**ముస్తాబాద్ మన వార్త ఏప్రిల్ 3** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో యాదవ సంఘం మండల అధ్యక్షుడు రాగం నాగరాజు గారి ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి, భారత రాష్ట్ర సమితి పట్టణ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, CWFI రాష్ట్ర కమిటీ సభ్యులు గీస బిక్షపతి, వార్డు సభ్యులు, యాదవ సంఘం సభ్యులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు

## హిందూ సమ్మేళన కమిటీ ఏకగ్రీవం



**పెబ్బేరు. మార్చి03(మనవార్త ప్రతినిధి)**రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (100)శతాబ్ది ఉత్సవాల సందర్భంగా పెబ్బేరు ఉప మండలంలో హిందూ సమ్మేళనం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం పట్టణంలోని శ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో జరిగిన సమావేశంలో హిందూ సమ్మేళన కమిటీని ఎన్నుకున్నారు. హిందూ సమ్మేళన కమిటీ అధ్యక్షుడిగా దేవరశెట్టి మహేష్ను ఎన్నుకోగా, ఉపాధ్యక్షులుగా టి. రాఘవేంద్ర రెడ్డి, మంగరాయిమన్యం, రవి కుమార్ రెడ్డి ఎంపికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా హనుమంతు రెడ్డి, సహాయ కార్యదర్శులుగా భీమిశెట్టి శ్రీనివాసులు, అస్కాని ఆనంద్, మేకల ఎల్లయ్య, టీవీఎస్ బుజ్జి, వేణు (ఆర్ట్స్), మేదరి రంగస్వామి నియమితులయ్యారు. కోశాధికారిగా గుర్రంగడ్డ శ్రీనివాస్ రెడ్డి, ప్రచార కార్యదర్శులుగా గొడుగు బాలవర్ధన్, తోకల మహేష్, మోతె రాఘవేంద్రలను ఎంపిక చేశారు. గౌరవ అధ్యక్షులుగా టి. రామచంద్రా రెడ్డి, గౌని హేమా రెడ్డి, బసాల వెంకటేశ్వర్ రెడ్డి, నాగిరెడ్డి, పురుషోత్తం, గోవర్ధన చారి (గోపిబిపూజారి), నవీన్(పూజారి) బాధ్యతలు చేపట్టారు. ఈ నెల 16వ తేదీ గురువారం సాయంత్రం 4 గంటలకు వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం సంత మార్కెట్లో హిందూ సమ్మేళనం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి "స్వామి కమలానంద భారతి" ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. హిందూ బంధువులు, ఆలయ కమిటీ సభ్యులు, భజన బృందాలు, అయ్యప్ప స్వాములు, శివ స్వాములు,ఇతర హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు కుటుంబ సమేతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## కె.సి.ఆర్ హయాములో గ్రామాల వికాసం-రేవంత్ హయాములోగ్రామాలవిధ్వంసం



**కల్వకుర్తి. ఏప్రిల్ 03 మన వార్త ప్రతినిధి** కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్ "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో బాగంగా గ్రామీణా అభివృద్ధికి వచ్చే నాయకులను,ప్రజలనునిలదీయాలిగాంధీజీకలలుకన్నగ్రామస్వరాజ్యం,పల్లెలు ప్రగతికి పట్టుకొమ్మలు అనే నినాదం నిజం చేసినమహానాయకుడు కె.సి.ఆర్ అని. కె.సి.ఆర్ గ్రామాలలో పచ్చదనం పరిశుభ్రత పెంచడం వల్ల ప్రజలలో మానసిక స్థితి స్థిరంగా ఉండి అభివృద్ధి వైపు అడుగులు వేస్తారని గ్రామాలలో ప్రకృతి వనాలు, పార్కును,వైకుంఠ ధామం,గ్రామీణ క్రీడామైదానం వంటి వినూత్న సంక్షేమ పథకాలుచేపట్టారనివారుఅన్నారు. పారిశుద్ధ్యకార్మికులను పెంచి ప్రతిరోజూ గ్రామంవరిశుభ్రంగా ఉంచారని10లక్షలరూపాయలు కేటాయించి ట్రాక్టర్ కొనుగోలు చేస్తూ మంచి నీటి ట్యాంకర్ 1.50లక్షలతో ఏర్పాటు చేసి మొక్కలను కాపాడటమే కాక మంచి నీటి సరఫరా కోసం ఉపయోగించారని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ అన్నారు. మన ఊరు మన బడి పేరుతో నూతన పాఠశాలలు నిర్మించడమే కాక శిథిలమైన పాఠశాలల్లో నిధులు కేటాయించి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించిన ఘనత కె.సి.ఆర్ ది అని అదేవిధంగా గ్రామాలలో సి.సి. రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం కోసం ప్రతి ఏటా 10లక్షలు కేటాయించి గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించిన ఘనత కె.సి.ఆర్ కి చెందుతుందని వారు తెలిపారు. యుద్ధప్రాతిపదికన చెరువులమరమత్తులు,వాటర్ షెడ్డులు నిర్మించి వ్యవసాయాన్ని కె.సి.ఆర్ పండుగచేశారనిఅన్నారు. గ్రామాలను నిర్వీర్యం చేసి విధ్వంస పాలన కొనసాగిస్తున్న రేవంత్ రెడ్డి. గ్రామ పంచాయతీ ఎన్నికలు సకాలములో నిర్వహించకుండా గ్రామాలకు రాయాపైసాకూడాకేటాయించకుండా గ్రామాలను విధ్వంసం చేసిన జీరో చక్రవర్తి రేవంత్ రెడ్డి అని బిఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ దుయ్యబట్టారు. రెండున్నర సంవత్సరాలు కాలయాపన చేసి న్యాయస్థానాలు మొట్టికాయలు వేస్తే బి.సి. రిజర్వేషన్లు అమలు చేయకుండా ఆధారా బాదరాగా ఎన్నికలు నిర్వహించి కేంద్ర నిధులను దారి మళ్లిస్తున్న సి.ఎం గ్రామీణా అభివృద్ధి పేరిట గ్రామాలకు రావడం సిగ్గుచేటైననీ అని ఘాటుగావిమర్శించారు. తాను ముఖ్యమంత్రి అయిన తర్వాత గ్రామాలలో ఎటువంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టారు అనే అంశం మీద శ్వేతపత్రం విడుదలచేసి గ్రామీణాఅభివృద్ధికికార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని వారు డిమాండ్ చేశారు. రైతుకళ్లలోఆనందంలక్ష్యంగాసాగినకె.సి.ఆర్. పాలన. దేశానికి వెన్నుముక్క రైతు అలాంటి రైతు రాజు లాగా ఉండాలని కె.సి.ఆర్ రైతుల కోసంఅనేకసంక్షేమపథకాలుప్రారంభించారని దేశములో ఏ రాజకీయ నాయకుడు ఊహించని విధంగా రైతు బంధు,రైతు బీమాఇచ్చి చూపిన నాయకుడు కె.సి.ఆర్ అని వారు కొనియాడారు. 24గంటలకరెంట్,సకాలములోయూరియాఅందించి,మద్దతు ధర,సాగు నీళ్లు అందించి వ్యవసాయాని పండుగ చేసిన ఘనత కె.సి.ఆర్ ది అన్నారు. కాంగ్రెస్ హయాములో కరెంట్ కోతలతో,యూరియా కొరతతో పంటలు ఎండి మద్దతు ధర లేక వ్యవసాయం పాడు పడి రైతులుఆత్మహత్యలుచేసుకుంటున్నారనిదుయ్యబట్టారు. సమస్యలు గాలికి వదిలి ప్రచారం కోసం ఆర్భాటాలు చేయడంవిడ్డూరమనిఅన్నారు. గ్రామాలకువచ్చేనాయకులను,అధికారులను ప్రజలు మహిళలకు 2500,ఆసరా పింఛన్లు 4000,తులం బంగారం, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు,కె.సి.ఆర్ కిట్టు,రైతు భరోసా, రైతు రుణ మాఫీ,వ్యవసాయ కూలీలకు రైతు భరోసా ఏమైందని నిలదీయాలని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ పిలుపునిచ్చారు.

## ప్రజా పాలన పట్టణ ప్రగతి 99 రోజుల్లోభాగంగా పర్యటించిన కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్




**కల్వకుర్తి. ఏప్రిల్ 3. మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీ 20వ వార్డు కౌన్సిలర్ చిమ్ముల లలిత శ్రీకాంత్ రెడ్డి 21వ వార్డ్ కౌన్సిలర్ మబ్బు రామరాజు వార్డులలో ప్రజా పాలన పట్టణ ప్రగతి లో భాగంగా 99 రోజుల కార్యక్రమంలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఈరోజు కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ఇంద్రానగర్ కాలనీ 20&21వ వార్డులో ఉదయం 6 గంటల నుండి కాలనీలో తిరుగుతూ ప్రజాసమస్యలను తెలుసుకుంటూ ప్రతి మురికి కాలువను కల్వకుర్తి మున్సిపాలిటీ అధికారులతో నాయకులతో కలిసి వెళ్లి మున్సిపల్ కార్మికులతో గత పది సంవత్సరాలుగా శుభ్రం చెయ్యని మురికి కాలువలను 20 మంది కార్మికులను పెట్టి శుభ్రం చేపించడంజరిగింది. ఈ సందర్భంగా ఇంద్రానగర్ కాలనీవాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఏనాడు కూడా మురికి కాల్వలను తీయలేదని దానితో మురికి కాలువలు చెత్తాచెదారంతో పేర్కొపోయాయని కాంగ్రెస్ నాయకులే స్వయంగా వచ్చి మున్సిపల్ కార్మికులతో పని చేయించడం గొప్ప విషయమనిఅలాగేఇంద్రానగర్ కాలనీలో వైర్లకు తలుగుతూ ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న ధనికులకే డబల్ బెడ్ రూములు వచ్చాయని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంద్రమ్మ ఇల్లు ప్రతి పేదవాడికి లబ్ధిదారునికి రావడం జరిగిందని గతంలో కూడా ఇంద్రమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీతోనే కల్వకుర్తి పట్టణఅభివృద్ధిజరుగుతుందనిఆనమ్మకంతోనే ఓట్లు వేసి గెలిపించడం జరిగిందని ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇంద్రానగర్ 20& 21వ వార్డు కాలనీ అభివృద్ధికి బాటలు వేస్తున్న కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ గారికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి కి 20 వార్డు కౌన్సిలర్ చిమ్ముల లలితా గారికి 21 వ వార్డు కౌన్సిలర్ మబ్బు రామరాజు గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది అనే విధంగా వారి పాలనఉండేదని దానికినిదర్శనమేఎన్నోసంవత్సరాలుగా మురికి కాలువలను గత ప్రభుత్వంలో తీయలేదని కంపు కంపు గా ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ సిబ్బందితో దగ్గరుండి క్లీన్ చేయించడం జరిగిందని ఇప్పటినుండి ప్రతి10 లేదా 15 రోజులకు ఒకసారి కచ్చితంగా మురికి కాలువలు శుభ్రంచేయడంజరుగుతుందని కాలనీలలో ప్రమాదకరంగా ఉన్న చెట్లను కాలనీలో ఇలాంటి సమస్య ఉన్న కచ్చితంగా ఆ సమస్య పరిష్కరించడంజరుగుతుందని వారు అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని ఇందిరమ్మ ఇండ్ల ప్రణాళికకొనసాగుతూనే ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చిత్తారి ఎల్లమ్మ శ్రీనివాస్. షేక్ ఎజాస్ మాజీ కౌన్సిలర్ పద్మ చిన్న. రమేష్ యాదవ్. రామకృష్ణ. కృష్ణ కుమార్. ధార మల్లేష్. హబీబ్ ఇంద్రానగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## చంద్రమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన గొల్లపల్లి రాజేందర్



**ములుగు జిల్లా ఏప్రిల్03 మన వార్త ప్రతినిధి** తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి. ణతీ,,దనసరి. అనసూయ(సీతక్క)ఆదేశాలమేరకు,జిల్లా అధ్యక్షులు-పైడాకుల. అశోక్ సూచనలమేరకు మల్లంపల్లి మండలం రామచంద్రపురం గ్రామం గూడూరు. జనార్ధన్ రెడ్డి వారి తల్లి-చంద్రమ్మ దసదిన కార్యక్రమానికి హాజరై,వారి చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన నియోజకవర్గ కో-ఆర్డినేటర్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు-గొల్లపల్లి. రాజేందర్ గౌడ్ వారితోపాటు జిల్లాలోని సీనియర్ నాయకులు,జిల్లా నాయకులు,మండల నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ములుగు జిల్లా ఏప్రిల్ 3 మన వార్తా ప్రతినిధి** రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకులి నూతన వధూవరులను ఆశీర్వదించిన ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ గారు ములుగు మండలం మదనపల్లి గ్రామానికి చెందిన పోరిక ఉత్తమ్ కుమార్ అర్పిత కుమారుడు రోహిత్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్,మదనపల్లి మాజీ సర్పంచ్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జన్ను రవి,ాజూ మాజీ చైర్మన్ వేల్పూరి సత్యనారాయణ రావు, డా సంతోష్,నాయకులు రాజకుమార్,రాకేష్ గ్రామ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ టవర్ ఎక్కి యువకుడు హల్చల్...

**-ఎమ్మెల్యే హామీతో విద్యుత్ టవర్ దిగివచ్చిన యువకుడు...**

**-6 గంటలుగా గ్రామంలో హై టెన్షన్ ఎమ్మెల్యే రాకతో కథ సుఖాంతం....**



**చేగుంట ఏప్రిల్ 3 ( మన వార్త ప్రతినిధి )**గతంలో అమలులో ఉన్న విధంగానే వీఆర్ఏ వ్యవస్థను పునరుద్ధరించి నిరుద్యోగులకు అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ ట్రాన్స్‌మిషన్ టవర్ ఎక్కిన యువకుడు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హామీ ఇవ్వడంతో చివరకు సురక్షితంగా కిందకు దిగాడు. శుక్రవారం మెదక్ జిల్లా చేగుంట మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన ప్రదీప్ అనే యువకుడి టవర్ ఎక్కి ఆందోళనకు దిగాడు. మస్కూరి ఉద్యోగంతో పాటు పాత వీఆర్ఏ వ్యవస్థను తిరిగి అమలు చేయాలని డిమాండ్ చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గ్రామస్తులతో కలిసి అతడిని కిందకు దించేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ క్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వచ్చి సమస్య పరిష్కారానికి హామీ ఇస్తేనే క్రిందకు దిగుతానన్ని చెప్పడంతో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పొలంపల్లికి చేరుకుని వీఆర్ఏ వ్యవస్థ సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీతో పాటు అసెంబ్లీ లో బిఆర్ఎస్ పార్టీ తరఫున పోరాటం చేస్తామని హామీ ఇవ్వడంతో ప్రదీప్ తన ఆందోళన విరమించి టవర్ పైనుంచి కిందకి దిగివచ్చాడు. ఈ ఘటనతో గ్రామంలో కొంతసేపు ఉద్రిక్తత నెలకొన్నప్పటికీ యువకుడు సురక్షితంగా దిగడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, ఫైర్ సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించారు.



## భీమ్ ఆర్మీ జిల్లా కమిటీ ఏర్పాటు చేసిన అధ్యక్షులు గడ్డం రవి



**నిజామాబాద్ జిల్లా ఆర్ ని రిపోర్టర్ వి.నుధాకర్( మన వార్త) ఏప్రిల్ 3** నిజామాబాద్ భీమ్ ఆర్మీ జిల్లా కమిటీని ఏర్పాటు చేసినట్లు గడ్డం రవి తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు గడ్డం రవి మాట్లాడుతూ, రాష్ట్ర అధ్యక్షులు వనం మహేందర్ గారి ఆదేశాల మేరకు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా టి.ఎన్ రమేష్ రావణ్, జిల్లా ఉపాధ్యక్షులుగా ఎస్.కె అహ్మద్, జాయింట్ సెక్రెటరీగా ఓ మల్ల శ్యామ్, జిల్లా సంయుక్త కార్యదర్శిగా ఎస్.కె మెహరాజ్, జిల్లా కోశాధికారిగా ఎం. అజయ్ రావణ్ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. అని నిజామాబాద్ జిల్లా భీమ్ ఆర్మీ తెలిపారు.

## ఎన్.సి.సి. ఉపాధ్యాయుడికి ఉగాది పురస్కారం..




**జమ్మికుంట, ఏప్రిల్ 03( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్.సి.సి. ఉపాధ్యాయుడు మేకమల్ల శ్రీనివాస్ కి ఇటీవల కరీంనగర్ జిల్లా కేంద్రం ఫిలిం భవనం లో తెలుగు వెలుగు సాహితి వేదిక ఆధ్వర్యాన ఉగాది పురస్కారం అందుకున్నాడు. ఎన్.సి.సి. రంగంలో విద్యార్థులను నిష్ణాతులుగా తయారు చేస్తూ, గణితం బోధనకు పరిమితమవుతూ ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చే విధంగా వ్యవహరిస్తూ పాఠశాల కు మంచి పేరు తీసుకురావడం పై ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు మరియు సహచర ఉపాధ్యాయులు ఒక ప్రకటన లో హర్షం వ్యక్తం చేశారు. దేశానికి నిజమైన సైనికులను అందించే దిశగా, క్రమశిక్షణ కు మారు పేరుగా విద్యార్థులు నిలవాలని సన్మాన గ్రహిత యం. శ్రీనివాస్ సూచించారు. అందుకు గాను యన్.సి.సి. ఉపాధ్యాయుడిగా ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ మరింత సేవలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు, ఉపాధ్యాయులు సంతోష్, రవీందర్ రెడ్డి, స్రవంతి, యేసుమని, వనజ, జ్యోతి, శైలజ, లక్ష్మి, ప్రేమలత, పద్మ, వైశాలి, త్రివేణి, తిరుమల, స్వరూప రాణి,స్వామి, రాం. రాజయ్య, సంపత్, సమ్మయ్య, ప్రభాకర్, వరదరాజు, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన పేరుతో ప్రభుత్వ నిధులు దుర్వినియోగం..

**జమ్మికుంట, ఏప్రిల్ 03( మన వార్త ప్రతినిధి):**ప్రజా పాలన పేరుతో ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేయడం తప్పితే ప్రజలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించడం లేదని సిపిఎం పార్టీ జమ్మికుంట పట్టణ కార్యదర్శి దండిగారి సతీష్ ఆరోపించారు. జమ్మికుంట పట్టణానికి సంబంధించిన 30 వార్డులో పారదర్శకంగా వార్డు సభలు నిర్వహించలేదని మొక్కుబడి కార్యక్రమంగా నిర్వహించారని పట్టణంలోని అనేక సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని, ఏయే వార్డులలో ఏ సమస్యలు ఉన్నాయో ఈ వార్డు సభల సందర్భంగా గుర్తించి వాటిని పరిష్కరించేందుకు ఆ వార్డులో ఉన్న ప్రజలను భాగస్వామ్యం చేయాలని అలా కాకుండా 99 రోజుల ప్రణాళిక అంటూ మొక్కుబడి కార్యక్రమంగా ఒకే పార్టీకి సంబంధించిన కార్యకర్తలు లేదా ఆయా కౌన్సిలర్ల కనుసన్నాలలో మాత్రమే వార్డు సభలు నిర్వహించారు తప్పితే,ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకున్నటువంటి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఆ పార్టీకి సంబంధించిన మున్సిపల్ చైర్మన్ కానీ, కౌన్సిలర్లు కానీ అంతగా పట్టింపు లేనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో డ్రైనేజీ సమస్యలు అలాగే కోతుల బెడద, ప్రధాన గాంధీ చౌరస్తా మోత్కులగూడెం చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యలు, ఎండాకాలం వస్తున్న సందర్భంలో నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు చర్యలు, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్య, గత ప్రభుత్వంలో నిర్మాణం చేసిన ఇండ్లను మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం వార్డులో ఎవరి ఇష్టానుసారంగా వారు అక్రమన చేసుకొని ఇండ్లకు తాళాలు వేసుకుంటున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న మున్సిపల్ శాఖ మరియు రెవెన్యూ శాఖ అధికారులు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు వద్దూరి కిషోర్, గద్దం శోభన్ లు పాల్గొన్నారు.




## మెరిసే చర్మం కోసం ప్రకృతి ఇచ్చిన వరం!



**డెస్క్:** మన భారతీయ సంప్రదాయంలో పసుపుకు ఉన్న ప్రాముఖ్యత అంతా ఇంతా కాదు. కేవలం వంట గదిలోకే పరిమితం కాకుండా, సౌందర్య పోషణలో కూడా పసుపు కీలక పాత్ర పోషిస్తుంది. అయితే పసుపు పొడి కంటే, పసుపు మొక్క వేళ్ల నుంచి తీసిన ఎసెన్షియల్ ఆయిల్ వల్ల చర్మానికి మరిన్ని మెరుగైన ప్రయోజనాలు ఉన్నాయని సౌందర్య నిపుణులు చెబుతున్నారు. ఈ నూనెలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు చర్మాన్ని తాజాగా ఉంచడమే కాకుండా, వివిధ రకాల చర్మ సమస్యల నుంచి రక్షణ కల్పిస్తాయి. దీనిని సరైన పద్ధతిలో వాడటం వల్ల ముఖంపై సహజమైన మెరుపు వస్తుంది. అయితే ఈ ఎసెన్షియల్ ఆయిల్ వాడేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి. దీనిని ఎప్పుడూ నేరుగా చర్మానికి లేదా జుట్టుకు రాసుకోకూడదు. కొబ్బరి, బాదం లేదా జొజోబా వంటి వాహక నూనె (ఝుతీతీఱవతీ ాఱశ్రీ)లతో కలిపి మాత్రమే వాడాలి. అలాగే చాలా తక్కువ మోతాదులో మాత్రమే దీనిని ఉపయోగించాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నూనె వాడిన తర్వాత చర్మం సూర్యరశ్మికి చాలా సున్నితంగా మారుతుంది, కాబట్టి ఎండలోకి వెళ్లేటప్పుడు తప్పనిసరిగా సన్‌స్క్రీన్ రాసుకోవాలి. ఇది చర్మానికి హాని కలగకుండా కాపాడుతుంది. ప్రతి ఒక్కరి చర్మ తత్వం వేర్వేరుగా ఉంటుంది కాబట్టి, ఈ నూనెను వాడే ముందు ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం మంచిది. అంటే శరీరంలో ఒక చిన్న భాగంపై రాసి చూసి, ఎలాంటి అలర్జీ రాకపోతేనే ముఖానికి వాడాలి. ఏదైనా కొత్త సౌందర్య సాధనాన్ని వాడే ముందు నిపుణుల సలహా తీసుకోవడం ఎల్లప్పుడూ శ్రేయస్కరం. ప్రకృతి ప్రసాదించిన ఈ సహజమైన నూనెలను శాస్త్రీయ పద్ధతిలో ఉపయోగిస్తే, ఎటువంటి ఖరీదైన రసాయన ఉత్పత్తుల అవసరం లేకుండానే మనం నిత్య యవ్వనంగా మెరిసిపోవచ్చు. ఏప్రిల్ నెలలో పెరిగే ఉష్ణోగ్రతల నుంచి చర్మాన్ని కాపాడుకోవడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి.

## యువతలో రాజకీయ 'పవనాలు'



యువత రాజకీయాల్లోకి రావాలని, పాలితులుగా ఉండకుండా పాలకులుగా వారు ఎదగాలని ప్రతీ ఒక్కరూ ఆకాంక్షిస్తారు. కానీ, ఆచరణలో ఆ దిశగా యూత్‌ను చైతన్య పరిచి రాజకీయ రంగంలో వారు ముందుకు సాగేలా ప్రోత్సహించే వారు కొద్ది మందే. ముఖ్యంగా యువతలో రాజకీయ చైతన్యం నింపుతూ.. తమదైన గమ్యం చేరుకునేలా ప్రోత్సాహం అందించడం కీలకం. ఆ దిశగా వారి అడుగులు పడేలా ప్రముఖ సినీ నటుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన వంతు ప్రోత్సాహం ఇస్తున్నారని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. తన జనసేన పార్టీలో యువతకు ప్రాధాన్యమిస్తున్నారు. సంప్రదాయ రాజకీయ పార్టీలకు ఉండే భావజాలానికి భిన్నంగా తన పార్టీలో జనసైనికులకు తమదైన పంథాలో ప్రయాణం కొనసాగించేలా దిశానిర్దేశం చేస్తున్నారు. ఫలితంగా యువతలో రాజకీయ చైతన్యం పెరుగుతున్నది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో పొలిటికల్‌గా జర్నీ చేయాలని యువతీ యువకులు నడుం బిగుస్తున్నారని చెప్పొచ్చు. జనసేన పార్టీలో జనసైనికులుగా తమ రాజకీయాన్ని షురూ చేయాలనే యువత పెద్ద ఎత్తున ఆసక్తి చూపుతున్నది.

**విలక్షణశైలి పవన్ సొంతం:**అధికార వికేంద్రీకరణ, పర్యావరణ పరిరక్షణ, సుపరిపాలన వంటి అంశాలతో పాటు దేశభక్తి గురించి నినదించే నాయకుడిగా పవన్ పేరు సంపాదించుకున్నారు. ముఖ్యంగా యువత అభిమానించే లీడర్‌గా పవన్ ఎమర్జ్ అయ్యారు. భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగానూ ఆయన సినీ నటుడిగా ఫుల్ ఫేమస్. గూగుల్‌లో ఆయన గురించి నెటిజన్లు ఎక్కువగా సెర్చ్ చేయడంతో గూగుల్ పాపులర్ పర్సన్‌గా యాక్టర్స్ కేటగిరీలో రికార్డుకెక్కారు. ఇక దేశంలో.. తెలుగు రాష్ట్రాలలోనే కాదు ఆ మాటకొస్తే.. దక్షిణాదియే కాదు.. యావత్ భారతదేశంలోనూ ఆయనకు పలుకుబడి ఉంది. దేశ ప్రధాని నరేంద్ర మోడీ చెప్పినట్లు ఆయనకొక 'తుఫాను'లాగా ముందుకెళ్లగలరు. హండ్రెడ్ పర్సెంట్ స్ట్రైక్ రేట్‌తో దేశరాజకీయాల్లో ఆయన చరిత్ర సృష్టించారు.

**దేశభక్తికి మారుపేరు:** 'అంత కలిపి నేను పిడికెడు మట్టే కావచ్చు. కానీ నేను ఒకసారి తలెత్తి చూస్తే ఒక దేశపు జెండాకు ఉన్నంత పొగరుంది' అంటూ అశేష అభిమానులను ఉద్దేశించి పవన్ చెప్పే మాటలు ప్రతీ ఒక్కరిలో ఉత్సాహాన్ని , దేశభక్తిని నూరిపోస్తాయి. ముఖ్యంగా యువతను ఉద్దేశించి.. 'కలలు కను' అంటూ గుంటూరు శేషేంద్ర శర్మ, బాలగంగాధర్ తిలక్ కవితలను ఉటంకిస్తూ..భావోద్వేగంతో పవన్ చెప్పే మాటల యువతను ఉత్తేజితం చేస్తున్నాయి. ప్రస్తుతం పాలనాపరంగా డిప్యూటీ సీఎంగా సేవలందిస్తూనే.. నటనాపరంగానూ కుదిరినంతలో సినిమాలు చేస్తూ.. ఒకే సమయంలో నటుడిగానూ, నాయకుడిగానూ.. జోడు గుర్రాల మీద స్వారీ చేస్తూ.. ప్రజల్లో ఉన్నారు. జనసేన అధినేతగా ఉన్న పవన్ కల్యాణ్.. ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి అత్యంత ఆత్మీయుడిగా ఉన్నారు. ఆయన భవిష్యత్తులో దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించే అవకాశాలు మెండుగానే కనిపిస్తున్నాయి. ఆయన తనను తాను తెలుగు రాష్ట్రాలకే పరిమితం చేసుకోకుండా దక్షిణ భారతదేశంతో పాటు ఉత్తర భారతంలోని వివిధ అంశాలపైన మాట్లాడటం చూస్తుంటే.. యువతలో రాజకీయ చైతన్యం కలిగించేలా.. వారికి జనసేనను ఒక రాజకీయ వేదికగా అందించేందుకు గేట్లు తెరిచే ఉంచినట్లు స్పష్టమౌతున్నది. ఇక దక్షిణ భారతాన
అయితే ఇప్పటికే పలువురు సినీ నటులు వెండితెరను వదిలి రాజకీయ రణరంగాన సంచలనాలు సృష్టించారు. ఆ కోవకు చెందిన నాయకుడిగా పవన్ కల్యాణ్ నిలిచారు. అయితే, పవన్ తనదైన శైలిలో స్వయం ప్రకాశితుడిగా, పడి లేచిన కెరటం లా రాజకీయ రంగంలో ముందుకు సాగుతున్నారు.

**ఆయన భాషలోనే మరో మాటలో చెప్పాలంటే..** 'ఎక్కడ నెగ్గాలో కాదు..ఎక్కడ తగ్గాలో తెలిసిన వాడు గొప్పవాడు' అనే సినీ డైలాగ్‌ను రియల్ లైఫ్‌లోనూ పవన్ ఫాలో అవుతున్నట్లున్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని అందులో.. బలమైన భావజాలం, సిద్ధాంతం, దేశం పట్ల ప్రేమతో, దేశభక్తితో కూడిన పార్టీగా ఉన్న జనసేనలోకి యువత పెద్ద ఎత్తున రావాలని.. నవ భారత నిర్మాణానికి అడుగులు పడాలని ఆశిస్తున్నా.



**-లింగబత్తిని కృష్ణ,**
**జర్నలిస్ట్, సెల్:9701923260.**

# గ్రాట్యుటీ రూల్స్‌లో కీలక మార్పులు..





**న్యూఢిల్లీ,** ప్రైవేట్, ప్రభుత్వ రంగ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం కీలక శుభవార్త అందించింది. కొత్త లేబర్ కోడ్స్ అమల్లోకి రావడంతో గ్రాట్యుటీ నిబంధనల్లో ముఖ్యమైన మార్పులు చోటుచేసుకున్నాయి. గతంలో ఒకే సంస్థలో కనీసం ఐదేళ్లు పనిచేస్తేనే గ్రాట్యుటీ పొందే అవకాశం ఉండేది. అయితే ఇప్పుడు కొన్ని కేటగిరీల ఉద్యోగులకు కేవలం ఒకే ఏడాది సర్వీస్‌తోనే ఈ ప్రయోజనం పొందే అవకాశం కల్పించారు.కొత్త నిబంధనల ప్రకారం ఈ మార్పులు 2025 నవంబర్ 21 నుంచి అమల్లోకి వచ్చినట్లు ప్రభుత్వం వెల్లడించింది. దీంతో ఆ తర్వాత ఉద్యోగంలో చేరినవారికి లేదా కొత్త కోడ్ ప్రకారం పనిచేసే వారికి ఈ ప్రయోజనాలు వర్తిస్తాయి. ఉద్యోగం వదిలే సమయంలో లేదా రిటైర్మెంట్ సమయంలో లభించే మొత్తం కూడా పెరగవచ్చని నిపుణులు చెబుతున్నారు.అయితే ఇందులో ఒక కీలక ట్విస్ట్ ఉంది. ఈ ఒక ఏడాది నిబంధన అందరికీ వర్తించదు. ఫిక్స్‌డ్ టర్మ్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులకు మాత్రమే ఒక సంవత్సరం సర్వీస్ పూర్తి చేసిన తర్వాత గ్రాట్యుటీ లభిస్తుంది. వారు పనిచేసిన కాలానికి అనుగుణంగా కంపెనీలు గ్రాట్యుటీ చెల్లించాల్సి ఉంటుంది.ఇక శాశ్వత ఉద్యోగుల విషయంలో మాత్రం పాత నిబంధన కొనసాగుతుంది. అంటే, రెగ్యులర్ ఎంప్లాయిస్‌కు కనీసం ఐదేళ్ల సర్వీస్ తప్పనిసరి. అయితే మరణం లేదా అంగవైకల్యం వంటి ప్రత్యేక పరిస్థితుల్లో ఈ పరిమితి వర్తించదు.మరోవైపు గ్రాట్యుటీ లెక్కించే విధానంలో కూడా మార్పులు చేశారు. ఉద్యోగి బేసిక్ శాలరీ, డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ), రిటైనింగ్ అలవెన్స్ కలిపి మొత్తం సిటిసిలో కనీసం 50 శాతం ఉండేలా నిబంధనలు తీసుకొచ్చారు. దీంతో భవిష్యత్తులో ఉద్యోగుల చేతికి వచ్చే గ్రాట్యుటీ మొత్తం పెరిగే అవకాశం ఉంది.

# సర్వీస్ కేంద్రాల విస్తరణలో మారుతి దూకుడు




**ముంబై,** దేశంలోని అతిపెద్ద ఆటోమొబైల్ సంస్థ మారుతి సుజుకి ఇండియా తన అమ్మకాల అనంతర సేవల వలయాన్ని రికార్డు స్థాయిలో విస్తరించింది. 2026 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా 502 కొత్త సేవా కేంద్రాలను ప్రారంభించినట్లు సంస్థ ప్రకటించింది. ఒకే ఏడాదిలో ఇంత భారీగా విస్తరణ జరగడం సంస్థ చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం. దీంతో దేశంలోని 3,000కు పైగా నగరాలు, పట్టణాల్లో మొత్తం సేవా కేంద్రాల సంఖ్య 5,926కు చేరుకుంది.ఈ విస్తరణలో భాగంగా మహానగరాల నుంచి మారుమూల ప్రాంతాల వరకు వినియోగదారులకు సేవలు అందించేందుకు వివిధ రూపాల్లో కేంద్రాలను ఏర్పాటు చేశారు. అరెనా, నెక్సా వర్క్‌షాప్‌లు, అమ్మకాలు–సేవా కేంద్రాలు, వాహనంపై సేవ వంటి విధానాల ద్వారా వినియోగదారులకు మరింత చేరువ కావాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది.ఈ సందర్భంగా సంస్థ నిర్వహణ అధికారి హిసాషి టేకుచి మాట్లాడుతూ, వినియోగదారులు కేంద్రానికి వెళ్లినా, ఇంటి వద్ద సేవ కోరుకున్నా, ప్రయాణంలో సహాయం అవసరమైనా సంస్థ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. 2030□31 నాటికి తమ సేవా కేంద్రాల సంఖ్యను సుమారు 8,000కు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు.కంపెనీ తన తొలి సేవా కేంద్రాన్ని 1983లో ప్రారంభించగా, వెయ్యి కేంద్రాల సంఖ్యను చేరుకోవడానికి దాదాపు పద్నాలుగు సంవత్సరాలు పట్టింది. ఇక మార్చి నెలలో సంస్థ విక్రయాలు కూడా పెరుగుదల నమోదు చేశాయి. గత ఏడాది మార్చితో పోలిస్తే ఈసారి విక్రయాల సంఖ్య గణనీయంగా పెరిగింది. అదే సమయంలో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో కంపెనీ షేరు విలువ ఒక శాతం పెరిగి 12,632 రూపాయల వద్ద ముగిసింది.

# మళ్లీ తగ్గిన బంగారం ధరలు..



**హైదరాబాద్,** పసిడి ధరలు మళ్లీ తగ్గుతూ వినియోగదారులకు కొంత ఊరట కలిగిస్తున్నాయి. గత కొద్ది రోజులుగా అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావంతో పెరిగిన బంగారం ధరలు ఇప్పుడు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి.తాజా వివరాల ప్రకారం హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ స్వచ్ఛమైన బంగారం ధర రూ. 1,48,960గా నమోదైంది. అలాగే 22 క్యారెట్ బంగారం ధర రూ. 1,36,540గా ఉండగా.. 18 క్యారెట్ బంగారం ధర రూ. 1,11,720 వద్ద ట్రేడవుతోంది. గురువారంతో పోలిస్తే ప్రతి కేటగిరీపై రూ. 10 చొప్పున తగ్గుదల నమోదైంది.అంతకుముందు 24 క్యారెట్ బంగారం ధర రూ. 1,48,970గా ఉండగా, 22 క్యారెట్ రూ. 1,36,550, 18 క్యారెట్ రూ. 1,11,730గా ట్రేడ్ అయ్యాయి. ప్రస్తుతం స్వల్పంగా తగ్గినా, మొత్తం మీద ధరలు ఇంకా అధిక స్థాయిలోనే కొనసాగుతున్నాయి.ఇక దేశంలోని ఇతర ప్రధాన నగరాల్లో కూడా బంగారం ధరలు దాదాపు ఇదే స్థాయిలో ఉన్నాయి. ముంబై, బెంగళూరు, విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ బంగారం ధర రూ. 1,48,960గా ఉండగా, ఢిల్లీలో రూ. 1,49,110, చెన్నైలో రూ. 1,49,990 వరకు నమోదైంది.అంతర్జాతీయ పరిస్థితులు, ముఖ్యంగా ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు, డాలర్ విలువ పెరగడం వంటి అంశాలు బంగారం ధరలపై ప్రభావం చూపుతున్నాయి. యుద్ధం ప్రారంభానికి ముందు ఉన్న గరిష్ఠ స్థాయిల నుంచి ప్రస్తుతం ధరలు తగ్గుతున్నప్పటికీ, మార్కెట్‌లో అస్థిరత ఇంకా కొనసాగుతూనే ఉంది.నిపుణుల అభిప్రాయం ప్రకారం రాబోయే రోజుల్లో కూడా బంగారం ధరలు అంతర్జాతీయ పరిణామాలపై ఆధారపడి మారే అవకాశం ఉంది. కాబట్టి కొనుగోలు చేసే ముందు తాజా రేట్లు తెలుసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

# రేంజ్ రోవర్ కార్లపై భారీ డిస్కౌంట్..



**న్యూఢిల్లీ,** భారత్–యూకే మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ప్రభావంతో లగ్జరీ కార్ల మార్కెట్‌లో భారీ మార్పులు చోటుచేసుకోబోతున్నాయి. ముఖ్యంగా రేంజ్ రోవర్ కార్ల ధరలు గణనీయంగా తగ్గనున్నాయి.జాగ్వార్ ల్యాండ్ రోవర్ (జేఎల్ఆర్) తీసుకున్న తాజా నిర్ణయం ప్రకారం యూకే నుంచి పూర్తిస్థాయిలో దిగుమతి అయ్యే టాప్–ఎండ్ మోడళ్లపై ధరలు భారీగా తగ్గే అవకాశం ఉంది. దిగుమతి సుంకం 110 శాతం నుంచి 30 శాతానికి తగ్గించడంతో ఈ మార్పులు చోటుచేసుకుంటున్నాయి.దీంతో హైఎండ్ మోడళ్లైన రేంజ్ రోవర్ ఆటోబయోగ్రఫీ, ఎస్‌వీ ఎడిషన్ వంటి వేరియంట్ల ధరలు 13 నుంచి 25 శాతం వరకు తగ్గనున్నాయి. ప్రస్తుతం రూ. 2.75 కోట్లుగా ఉన్న ఒక మోడల్ ధర సుమారు రూ. 2.35 కోట్లకు చేరే అవకాశం ఉండగా.. రూ. 4.25 కోట్ల విలువైన టాప్ మోడల్ ధర దాదాపు రూ. 3.19 కోట్లకు పడిపోవచ్చని అంచనా.అయితే ఈ ధరల తగ్గింపు అన్ని మోడళ్లకు వర్తించదు. భారత్‌లోనే అసెంబుల్ చేసే సీకేడీ యూనిట్లకు ఈ ప్రయోజనం ఉండదు. అలాగే ఇతర దేశాల్లో తయారయ్యే కొన్ని మోడళ్లపై కూడా ప్రభావం ఉండదని కంపెనీ వర్గాలు తెలిపాయి.ప్రస్తుతం భారత లగ్జరీ కార్ల మార్కెట్‌లో జేఎల్ఆర్‌కు మంచి వాటా ఉంది. ఈ తాజా ధరల తగ్గింపుతో మెర్సిడెస్–బెంజ్, బీఎండబ్ల్యూ వంటి పోటీ సంస్థలకు గట్టి సవాల్ విసిరే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు.

# 'భూత్ బంగ్లా' రిలీజ్ వాయిదా ..




**ముంబై,** బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ నటిస్తున్న హారర్ కామెడీ చిత్రం 'భూత్ బంగ్లా' విడుదలకు సిద్ధమవుతోంది. ప్రముఖ దర్శకుడు ప్రియదర్శన్ తెరకెక్కించిన ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. ముందుగా ఈ సినిమాను ఏప్రిల్ 10న విడుదల చేయాలని మేకర్స్ భావించినప్పటికీ, కొన్ని కారణాల వల్ల రిలీజ్ తేదీని ఏప్రిల్ 17కు వాయిదా వేశారు.అయితే, అభిమానులను ఆకట్టుకునేందుకు ప్రత్యేక సర్ప్రైజ్ ఇవ్వాలని నిర్ణయించిన చిత్రబృందం, ఏప్రిల్ 16 రాత్రి 9 గంటల నుంచే స్పెషల్ షోలు ప్రదర్శించనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ సినిమా సెన్సార్ ప్రక్రియ పూర్తి చేసుకుని 'యూ/ఏ' సర్టిఫికేట్ పొందింది. సుమారు 2 గంటల 55 నిమిషాల నిడివితో రూపొందిన ఈ చిత్రం, హారర్‌తో పాటు కామెడీ మేళవింపుతో ప్రేక్షకులను అలరించనుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.ప్రియదర్శన్ శైలిలో వినోదాన్ని పంచే ఈ సినిమాలో అక్షయ్ కుమార్ కామెడీ టైమింగ్, భయానక సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. విడుదల వాయిదా పడినప్పటికీ, స్పెషల్ షోలతో ముందుగానే ప్రేక్షకుల ముందుకు రావడం సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది. బాలీవుడ్‌లో ఇటీవలి కాలంలో పెద్ద విజయాలు లేకపోవడంతో, ఈ సినిమాపై భారీ ఆశలు నెలకొన్నాయి.

# ఐపీఎల్ మ్యాచ్‌లు పెంపు?



**ముంబై,** ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన టోర్నమెంట్‌లలో ఒకటైన ఇండియన్ ప్రీమియర్ లీగ్ను మరింత విస్తరించే దిశగా కీలక చర్చలు జరుగుతున్నాయి. టోర్నమెంట్‌లో మ్యాచ్‌ల సంఖ్యను పెంచే అంశంపై అరుణ్ ధుమాల్ ముఖ్య వ్యాఖ్యలు చేశారు.ఒక స్పోర్ట్స్ చానల్‌తో మాట్లాడిన ఆయన, భవిష్యత్తులో ఐపీఎల్ మ్యాచ్‌ల సంఖ్యను ప్రస్తుత 74 నుంచి 94కు పెంచే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. టీ20 క్రికెట్‌పై అభిమానుల ఆసక్తి రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయాన్ని ఆలోచిస్తున్నామని చెప్పారు.మ్యాచ్‌ల సంఖ్య పెరిగితే ప్రతి జట్టు ఇతర జట్లతో రెండేసి మ్యాచ్‌లు ఆడే అవకాశం లభిస్తుందని ఆయన వివరించారు. దీంతో లీగ్ మరింత పోటీతో కూడినదిగా మారుతుందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఒక్కో జట్టు కొన్ని జట్లతో రెండుసార్లు, మరికొన్ని జట్లతో ఒక్కసారి మాత్రమే తలపడుతోంది.ఇటీవల కాలంలో ద్వైపాక్షిక సిరీస్‌లపై ఆసక్తి తగ్గుతూ ఉండటాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు తమ స్వంత టీ20 లీగ్‌లను నిర్వహిస్తున్నాయని చెప్పారు. ఇంగ్లాండ్‌లో 'ది హండ్రెడ్', ఆస్ట్రేలియాలో 'బిగ్ బాష్', యూఏఈలో అంతర్జాతీయ టీ20 లీగ్, దక్షిణాఫ్రికాలో ఎస్ఏ20 వంటి టోర్నమెంట్‌లు దీనికి ఉదాహరణలని పేర్కొన్నారు.మ్యాచ్‌ల సంఖ్యను 94కు పెంచితే ప్రతి జట్టు సీజన్‌లో సుమారు 18 మ్యాచ్‌లు ఆడే అవకాశం ఉంటుందని క్రీడా నిపుణులు భావిస్తున్నారు. దీంతో అభిమానులకు మరింత వినోదం, ఆటగాళ్లకు ఎక్కువ అవకాశాలు లభిస్తాయని అంచనా వేస్తున్నారు.మొత్తంగా చూస్తే, ఐపీఎల్‌ను మరింత విస్తరించేందుకు బీసీసీఐ చేస్తున్న ఈ కసరత్తు, రాబోయే సీజన్‌లలో టోర్నమెంట్ రూపురేఖలను పూర్తిగా మార్చే అవకాశం కనిపిస్తోంది.

# విజయ్ రిఫరెన్స్‌తో 'టీఎన్ 2026' టీజర్ 'జననాయకన్' ఆగినా తగ్గేదేలే!




**చెన్నై,** కోలీవుడ్‌లో ప్రస్తుతం 'టీఎన్ 2026' టీజర్ సంచలనంగా మారింది. దళపతి విజయ్ నటించిన 'జననాయకన్' చిత్రం అనుకోని కారణాలు, రాజకీయ ఒత్తిడులతో ఆగిపోయినప్పటికీ, ఇప్పుడు అదే రాజకీయ నేపథ్యాన్ని గుర్తు చేసేలా 'టీఎన్ 2026' సినిమా ముందుకు రావడం ఆసక్తిని రేకెత్తిస్తోంది.ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్న నట్టి నటరాజ్ ఒక సినిమా సూపర్ స్టార్ నుంచి రాజకీయ నాయకుడిగా మారే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నాడు. తమిళనాడు రాజకీయాలు, సినిమా ప్రభావం, ప్రజాదరణ వంటి అంశాల చుట్టూ తిరిగే పక్కా పొలిటికల్ సెటైరికల్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతోంది.ఈ కథను ప్రముఖ నటుడు తంబి రామయ్య అందించగా, ఆయన కుమారుడు ఉమాపతి రామయ్య దర్శకత్వం వహిస్తున్నారు. సంగీతాన్ని దర్శుక శివ అందిస్తుండగా, నిర్మాణ బాధ్యతలను కన్నన్ రవి నిర్వహిస్తున్నారు.ఇటీవల విడుదలైన టీజర్‌లో ఒక ప్రముఖ నటుడు తన అభిమాన సంఘాలను రాజకీయ పార్టీగా మార్చి ఎన్నికల బరిలోకి దిగితే ఎలా ఉంటుందనే అంశాన్ని చూపించారు. "ఒక నటుడు రాష్ట్రాన్ని ఎలా పాలిస్తాడు?" అంటూ ప్రస్తుత రాజకీయ నాయకులు ప్రశ్నించగా, వారిని ఢీకొంటూ హీరో ప్రజాదరణ సంపాదించే సన్నివేశాలు టీజర్‌లో హైలైట్‌గా నిలిచాయి.అలాగే ప్రస్తుత తమిళనాడు రాజకీయాల్లో చోటుచేసుకుంటున్న కొన్ని సంఘటనలను సెటైరికల్‌గా ప్రస్తావించినట్లు టీజర్‌లో స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. ఎం.ఎస్. భాస్కర్, ఇళవరసు, రెడిన్ కింగ్స్లీ వంటి నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.మొత్తానికి, 'జననాయకన్' ఆగిపోయినా ఆ తరహా రాజకీయ హీట్‌ను కొనసాగించేలా 'టీఎన్ 2026' సినిమా రాబోతుండటం కోలీవుడ్‌తో పాటు రాజకీయ వర్గాల్లో కూడా చర్చకు దారితీస్తోంది.

# అవకాశాల కోసం ముంబై వీడిన అర్జున్ టెండూల్కర్



**ముంబై,** ఐపీఎల్ 2026 సీజన్‌లో కొత్త జట్టుతో ఆడుతున్న యువ ఆల్‌రౌండర్ అర్జున్ టెండూల్కర్ తన కెరీర్‌కు సంబంధించిన కీలక నిర్ణయం వెనుక ఉన్న కారణాన్ని వెల్లడించాడు. గతంలో ముంబై ఇండియన్స్ తరఫున ఆడిన అర్జున్, ఈసారి ఎక్కువ అవకాశాలు దక్కాలనే ఆశతో జట్టును విడిచినట్లు తెలిపాడు. ప్రస్తుతం అతడు లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో కొనసాగుతున్నాడు.ఒక పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అర్జున్, ప్రతి ఆటగాడికి మైదానంలో ఆడే అవకాశం ఎంతో ముఖ్యమని చెప్పాడు. బెంచ్‌పై కూర్చోవడం తనకు నచ్చదని, మ్యాచ్‌లలో ఆడుతూ తన ప్రతిభను నిరూపించుకోవాలనే కోరికతోనే ముంబై జట్టును విడిచానని స్పష్టం చేశాడు. అవకాశం వచ్చినప్పుడు అత్యుత్తమ ప్రదర్శన చేయడం ప్రతి ఆటగాడి బాధ్యత అని పేర్కొన్నాడు.అలాగే ఐపీఎల్‌లో అమలులో ఉన్న 'ఇంపాక్ట్ ప్లేయర్' నిబంధనపై కూడా అర్జున్ స్పందించాడు. ఈ నియమం కారణంగా ఆల్‌రౌండర్లకు అవకాశాలు తగ్గుతున్నాయని, అందుకే తాను వ్యక్తిగతంగా ఈ విధానాన్ని వ్యతిరేకిస్తున్నానని తెలిపాడు. ఇతర దేశాల లీగ్‌లలో లేదా అంతర్జాతీయ టీ20ల్లో ఈ నియమం లేకపోవడం కూడా దీనికి కారణమని అభిప్రాయపడ్డాడు.ప్రస్తుత సీజన్‌లో తన ప్రదర్శనపై కూడా అర్జున్ ఆశాభావం వ్యక్తం చేశాడు. ఇప్పటివరకు ఆడిన మ్యాచ్‌ల్లో పెద్దగా ప్రభావం చూపలేకపోయినా, రాబోయే మ్యాచ్‌ల్లో మంచి ప్రదర్శనతో జట్టుకు విజయాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. లక్నో జట్టు మిడిలార్డర్ బలంగా ఉందని, టోర్నమెంట్‌లో ముందుకు వెళ్లే అవకాశాలు ఉన్నాయని అతడు విశ్వాసం వ్యక్తం చేశాడు.మొత్తంగా చూస్తే, ఎక్కువ అవకాశాలు పొందేందుకు జట్టును మార్చిన అర్జున్ టెండూల్కర్, ఈ సీజన్‌లో తనను తాను నిరూపించుకోవాలని కృతనిశ్చయంతో ఉన్నాడు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, Mahabubabad,, TELANGANA-506101.
Published at Jammikunta, **KARIMNAGAR-TELANGANA**. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com